నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

ఇంజనీరింగ్ డే వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 156 వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన ఎస్ఈ, ఈఈ, డీఈలు మాట్లాడుతూ తన ప్రతిభతో దేశానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఈ అసోసియేట్ అధ్యక్షులు వీ. రఘుపతి, డిప్లమా ఇంజనీర్ అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్.నాగయ్య, రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీ. మాధవరెడ్డి, డీపీఆర్ఈ తిరుపతయ్య, క్వాలిటీ కంట్రోల్ ఈఈ ఏ.దయాకర్‌రెడ్డి, ప్రసన్న, ఐబీ, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బీ, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

అధికారులను అడ్డుకున్న కౌన్సిలర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని రెడ్డికాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తాళం పగలగొట్టేందుకు వచ్చిన అధికారులను ఆ వార్డు కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి వార్డు ప్రజలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలం డీ.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద శ్యాంసుందర్‌రెడ్డి, ఓరుగంట శివకుమార్, సతీష్‌నాయక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటికీ ఎండమావిగానే ప్రజా స్వేచ్ఛ

- భూస్వాములపై తిరగబడ్డ చాకలి ఐలమ్మ
- ఆంధ్ర మహాసభ సభ్యుల సహకారంతో తిరుగుబాటు
- వెల్లోడి సమయంలోనే కమ్యూనిస్టులపై దాడులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నైజాం సంస్థానంలోని ప్రజలకు గుర్తుండే రోజు ఒకటి ఉంది. అదే 1947 సెప్టెంబర్ 17.ఇది తాత్కాలిక వెసులుబాటే కావచ్చు. కానీ కొందరికి ఎంతో సౌలభ్యం చేకూర్చింది. ఈ గడ్డపై ప్రజలు భూస్వాముల గూండాలు, వారి తాబేదారుల వలన, రజాకర్ల మూకలు, నిజాం పోలీసులు వల్ల ఈతి బాధలు అనుభవించారు. బంధగీ కోర్టులో కేసు గెలిచినా భూస్వాముల ఆగడాల వల్ల ఫలితం దక్కలేదు. తుదకు బలైపోయాడు. సాకలి ఐలమ్మ కౌలు భూమిని గుంజుకుంటే విసునూరు రామచంద్రారెడ్డి ఆ భూమి తన ఆధీనంలో ఉండాలి తప్ప ఇతరులకు అధికారం లేదని సాకు చూపి ఆమెను భూమి నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేశాడు. దీంతో ఐలమ్మ ప్రతిఘటించింది. ఆంధ్ర మహాసభ నాయకుల సంఘం పేరా ఆమెకు సహకరించి పంట రక్షణ చేశారు. ప్రజలు అప్పుడప్పుడే భూస్వాములను ఎదిరించే ప్రయత్నంలో మునుగోడులో ఒక రెడ్డిని, నేరేడులో మరో రెడ్డిని, పెనుకొండరం లో ఇంకో రెడ్డిని హతమార్చారు. ఈ ఘటనలన్నీ ఆనాటి వ్యవస్థ పై పాలకవర్గంపై దాడిగా గుర్తింపు పొందింది.



వెట్టిచాకిరికి వ్యతిరేకంగా గ్రామాలలోని అన్ని వృత్తుల వారు ఇబ్బందులను ఎదుర్కొని ఆంధ్ర మహా సంఘం సభ్యుల సహకారంతో తిరుగుబాటు మొదలైంది. ఇవన్నీ నైజాం పోకడకు పాలకుల గుండెల్లో దడ పుట్టించాయి. నైజాం సన్నిహితుడు కాసిం రజ్వీ ప్రైవేట్ సైన్యంగా రజాకార్లను ఏర్పాటు చేసి గ్రామాలపై దాడికి, దోపిడికి పూనుకున్నాడు.

భారతదేశంలో 1947 ఆగస్టు 15న స్వతంత్రం పొందినా, నైజాం సంస్థానంలో మాత్రం మార్పు రాలేదు. నైజాం భారత యూనియన్ లో కలవలేదు. పాకిస్తాన్లో కలిసేందుకు సిద్ధపడలేదు. స్వతంత్రంగానే ఉండే ప్రయత్నం చేశారు. నెహ్రూ ప్రభుత్వం సంవత్సరకాలం రాయబారం నడిపిన ఫలితం రాలేదు. ఒకపక్క అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితి, ఇంకో పక్క కాశ్మీర్ సమస్య వేధిస్తున్నాయి. ఇక ఆలస్యం చేయడం వృథా అని సర్దార్ వల్లభాయ్ పటేల్ రక్షణ మంత్రిగా ఉండి శాంతిభద్రలకు ఇబ్బంది ఏర్పడుతుందని పోలీస్ చర్య ప్రారంభించాడు. దీంతో రెండు నుంచి మూడు రోజుల్లోనే నైజాం లొంగిపోయాడు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను హైదరాబాదుకి రప్పించి సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో రజాకార్ల పీడ తొలగింది.

వెట్టిచాకిరికి తాత్కాలికంగా స్వేచ్ఛ లభించింది. రాష్ట్ర నిర్వాహకులుగా నిజాం అధికారిగా రాజ్య పాలన సాగింది. కానీ ప్రజల కోసం పనిచేసే ప్రజా చైతన్యం పెంచి.. దున్నేవారికి భూమి కావాలన్నా భూస్వాముల పెత్తనం పోవాలని ఆంధ్ర మహాసంగ సభ్యులు పోరాటం చేశారు. కానీ నైజాం సైన్యం లాగే నెహ్రూ సైన్యం కూడా దాడులకు పూనుకుంది. నిర్దాక్షిణ్యంగా సంఘ సభ్యులను హతమార్చడం మొదలైంది. హైదరాబాద్ లో అరాచకాలను కారణాన్ని చూపుతూ జేఎన్ చౌదరి తొలగించి వెల్లోడిని నియమించారు. ఈయన వచ్చిన తర్వాత సంఘ సభ్యులు(కమ్యూనిస్టు పార్టీ సభ్యులు) పై దాడులు తీవ్రమయ్యాయి. నైజాం సైన్యం, భూస్వాములు, వారి గుండాల చేత హత్యా కావింపబడ్డ సామాన్య జనం కంటే నెహ్రూ సైన్యాలు వచ్చి చేసిన దాడుల వలన కమ్యూనిస్టులు ఎక్కువమంది హతమయ్యారు. మొత్తం మీద సుమారు 450 కి పైగా అమరవీరులయ్యారు. నైజాం పీడ విరగడైన భూస్వామ్య విధానంలో మార్పు రాలేదు. కాలక్రమంగా 76 సంవత్సరాలుగా పెట్టుబడిదారీ విధానం వేలునుకుంది. పెట్టుబడిదారీ దోపిడీ, దౌర్జన్యం పెచ్చుమిరాయి. ప్రజలు ఆశించిన స్వేచ్ఛ నేటికీ ఎండమావి గానే మిగిలింది.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, యాంటి లార్వా, ఫాగింగ్, డ్రైనేజీ కాలువల శుభ్రం, నీటి నిలువ లేకుండా చూడడం, ఇతర పారిశుధ్య చర్యలు చేయడానికి మున్సిపల్, పంచాయితీ, మలేరియా సిబ్బంది కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాధిత్య భవన్‌లో వైద్య, ఆరోగ్యశాఖ డాక్టర్లు, ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, డెంగీ కేసులు నమోదవుతుండటంతో వైద్యాధికారులు అప్రమత్తమతంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్స అందించడంతో పాటు, వ్యాధులు ప్రబలకుండా దోమల



నివారణకు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. అన్ని పీహెచ్‌సీలలో, బస్తీ దవాఖానల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్యశాఖ ఇప్పటికే కిట్లను సిద్ధం చేసిందని, డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేయడం, దోమల నివారణకు ఎంటమాలజీ విభాగంతో పాటు మునిసిపల్, పంచాయతీ సిబ్బందితో కలిసి యాంటి లార్వా, ఫాగింగ్, డ్రైడే వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డెంగ్యూ కేసుల వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపిఓలు, డాక్టర్లు, ఎంపీపీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులతో మండల స్థాయి సమావేశములు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో దోమల నివారణకు డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

టెస్టుల రిపోర్ట్‌లు అందజేయాలి

ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు మాస్టర్ చెకప్‌లో భాగంగా ఎనిమిది రకాల టెస్టులను చేసి రిపోర్టులను అందజేయాలని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మహిళా ఆయుష్ డాక్టర్లు, స్టాఫ్ నర్సుల ను, మెడికల్ కళాశాల మహిళా డాక్టర్లు, ఉమెన్ మెడికల్ స్టూడెంట్ లకు విధులు కేటాయించాలని ఆయన ఆదేశించారు. మహిళా మెడికల్ క్యాంపులకు క్షేత్రస్థాయిలో ఏపీఎంలు, సీసీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మహిళలను మహిళా ఆరోగ్య మెడికల్ క్యాంపులకు తరలించి వైద్య చికిత్సలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన ఆదేశించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు, డిసిహెచ్ఎస్ డా.మాత్రు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రాజ కుమారి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పేదల పిల్లలకు సేవలు చేస్తున్న అంగన్ వాడీ ఉద్యోగుల పర్మినెంట్ ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఐదో రోజు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె కొనసాగింది. చెవిలో పువ్వుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత 45 ఏండ్లగా సేవలందిస్తున్న అంగన్‌వాడీలను



నల్లగొండ కలెక్టరేట్

పర్మినెంట్ చేసి కనీస వేతనం ఇరవ ఆరువేల రూపాయలు ఇవ్వాలన్నారు. 28 ప్రధాన డిమాండ్లతో నిర్వహించే సమ్మెకు ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు ఆటంకం కలిగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ



నార్కట్‌పల్లి

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, ప్రమీల, పెండెం యాదమ్మ, ప్రకృతాంబ, పాదూరి లక్ష్మి, మంగ, సునంద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు టీడీపీ మద్దతు

గత ఐదు రోజులుగా నిరువధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరానికి తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్‌వీ యాదవ్ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంగన్వాడీల పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటానని తెలిపారు. వారి వెంట టీఎన్‌టీయూసీ జిల్లా నాయకులు ఎంఏ. రఫీ ఉన్నారు.

మిర్యాలగూడ : సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే కేంద్రాలు తెరచాలని ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీలపై వేధింపులు చేస్తున్నారని వాటిని వెంటనే ఆపాలని ఆయా పార్టీలు, ప్రజా సఘాల నాయకులు డిమాండ్



మిర్యాలగూడ

చేశారు. సిఐటియు ఏఐటియూసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీల సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కాంగ్రెస్, బీఎస్పీ, కాంగ్రెస్ కిసాన్ సెల్, ఎంపీటీసీలు, సర్పంచులు, బీసీ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎండీ. సయ్యద్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బీఎస్పీ రాష్ట్ర నాయకులు డా.జే. రాజు, నాయకులు చిరుమరి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, ఎండి సలీం, కౌన్సిలర్ జాని, శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, మెరుగు శ్రీనివాస్, యూనియన్ నాయకులు బొందు పార్వతి, మల్లేశ్వరి, ప్రమీల, నిర్మల, అరుణ, వజ్రమ్మ కవిత, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అంగన్‌వాడీ ఉద్యోగులను



చందూరు

పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నుంచి నల్లగొండ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ ప్రజ్ఞాపురం,ఉమా. సింగారపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : అంగన్‌వాడీ కేంద్రాలపై దాడులు చేస్తూ తాళాలు పగలకొడుతున్న అధికారులు తక్షణమే ఈ దాడులు ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్‌వాడీల ఐదవ రోజు సమ్మెలో భాగంగా చండూరు తహసీల్దార్ కార్యలయం ముందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.రామ లింగయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ జీరిపోతుల దనంజయ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.వెంకటేశం, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జగదేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : గత 48 సంవత్సరాల క్రితం అంగన్‌వాడీ వ్యవస్థను స్థాపించి అంగన్వాడీలకు



హాలియా

ఉపాధి చూపించింది కాంగ్రెస్ పార్టీ అని నేడు అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఎదుర్కొంటున్న కనీస వేతనం 26,000 అమలు చేసేది రానున్న కాంగ్రెస్ పార్టీ అని యువజన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయ వీర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన సమస్యలపై చేస్తున్న నిరవధిక సమ్మె ఐదో రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. మద్దతు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మెన్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వెంపటి శ్రీను, సంజీవరెడ్డి, చిన్న నారాయణ, కుందూరు రాజేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, పొదిలి వెంకన్న, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మణెమ్మ, యాదమ్మ, సుగుణమ్మ, ప్రసన్నలక్ష్మి, ఎల్లమ్మ, వసుంధర, అరుణ, పర్వీన్, విజయ,శారద, వెంకటమ్మ, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

రజాకారులను తరిమికొట్టిన కమ్యూనిస్టు దళాలు

- రావులపెంట కేంద్రంగా సాయుధ పోరాటాలు
- తోపు చర్ల పిర్కాలో ప్రధాన భూమిక

నవతెలంగాణ-వేములపల్లి

భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం ఆనాడు చేసిన పోరాటాలు నేటి తెలంగాణకు పునాదులు వేసింది కమ్యూనిస్టు యోధులు. ఆనాటి అరాచక నైజం నవాబును ఎదిరించడంలో రావలపెంట ధళం తోపు చర్ల పిరికలో కీలక పాత్ర వహించింది. బావ ప్రకటన స్వేచ్ఛ, వెట్టి చాకిరి, అక్రమ వసూళ్లు, అరాచక రాక్షస చేష్టలతో హైదరాబాదు సంస్థానంలో విసిగిన ప్రజలు తెలంగాణ రైతాంగ సాయుధ గెరిల్లా పోరాటాలు నిర్వహించారు. పోరాటంలో ఎంతోమంది నిజం నిరంకుశ పాలనలో ఎదురొడ్డి ప్రాణాలు వదిలారు. ఆనాటి వీరుల త్యాగఫలమే నేటి నవతెలంగాణ.

భారతదేశం మొత్తం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటుంటే తెలంగాణలో మాత్రం కూడు, గుడు దొరక్క అల్లాడిపోతున్నారు. కారణం హైదరాబాద్ సంస్థానంలో నిజం నవాబు ప్రత్యేక పాలన.. 1947 ఆగస్టు 15న స్వతంత్రం వచ్చి దేశవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటుంటే హైదరాబాదు సంస్థానంలో మాత్రం స్వతంత్రానికి నోచుకోలేదు. తెలంగాణలో స్వతంత్రానికి నోచుకోక బానిస సంకెళ్లతో వెట్టి చాకిరీతో ప్రజలు విసిగిపోయారు.తెలంగాణ లో విముక్తి కోసం పోరాటం కొనసాగించడంతో రక్తపు టేరులు కారాయి. అందులో భాగంగా తోపు చర్ల పిర్కాలో రావులపెంట, పాములపాడు, ఆగా మోతుక్కూర్ గ్రామాల్లో ప్రజల ఆగ్రహం ఉవ్వెత్తున ఎగిసి పడింది. తోపుచర్ల పిరకలో నాటి ఉమ్మడి వేములపల్లి మండలంలో ప్రజలనుండి అక్రమ వసూళ్లకు



పాల్పడి, హత్యలకు, అత్యాచారాలకు పాల్పడడంతో విసిగిన ప్రజలు తిరగబడ్డారు. అదే సమయంలో ఉమ్మడి మండలంలోని మొలక పట్నం గ్రామంలో పోలీస్ స్టేషన్ కేంద్రంగా రావులపెంట, పాములపాడు కేంద్రాల్లో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారు. నైజాం పరిపాలనకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై అణచివేత చర్యలు చేపట్టారు. దీంతో విసిగిన ప్రజలు రావుల పెంట కేంద్రంగా ఉద్యమాలకు నడుము చుట్టారు. రావులపెంటలోని భూస్వామ్య కుటుంబంలో జన్మించిన చల్లా సీతారామరెడ్డి ఉద్యమ రచన చేసి రావులపెంట ,పాములపాడు, ఆమనగల్లు గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. రహస్యంగా వారు ఏర్పాటు చేసుకున్న స్థావరాలపై గెరిల్లా దాడులు నిర్వహించి ఎదుర్కొన్నారు. రావులపెంటలో రజాకార్లు చుట్టూ ముట్టడంతో పాములపాడు, రావులపెంట రైతాంగ సాయుధ దళాలు మూకుమ్మడిగా దాడి చేసి రజాకార్లను తరిమికొట్టారు. రజాకార్లను తరిమికొట్టేందుకు క్యాంపులు ఏర్పరచుకొని వ్యూహరచన చేసినవారిలో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి. అదే సమయంలో పరిసర గ్రామాల్లో సాయుధ పోరాట యోధుల సమాచారం కోసం ఉద్యమంలో ఎంతో మందిని హింసలు పెట్టి హత్య చేశారు. దొండవారిగూడెం గ్రామంలో సైతం బలవంతంగా తీసుకెళ్లి వారితోనే రేగి చెట్ల కంపను కుప్పగా వేసి అందులోనే దాహనం చేశారు. నిజాం వ్యతిరేక పోరాటాలు జరుగుతున్న ప్రాంతాల్లో నిజాం పోలీసులు మోహరించి రాక్షసంగా హింసించారు. రావులపెంట, పాములపాడు, తడకమళ్ళ గ్రామాల్లో రజాకారుల రాక్షసత్వం ఎదుర్కోవడం కోసం పాములపాడు, రావులపెంట దళాలు ఎదురొడ్డి పోరాడారు. రావులపెంట కేంద్రంగా రజాకారులకు తెలంగాణ సాయుధ పోరాట యోధులకు హెరాహెూరీగా కాల్పులు జరగడంతో నిజాం సైన్యం వెనిదిరిగిపోయింది. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి రావులపెంట కేంద్రంగా చాల్లా సీతారామరెడ్డి తోపాటు, నారా బోయిన నరసయ్య, గుంటి వెంక నర్సయ్య, గట్టికొప్పుల రామిరెడ్డి తో మొదటి సమావేశం నిర్వహించారు. అనంతరం ధరణికోట సుబ్బయ్య, అవి రెండ్ల ఎల్లయ్య, జిన్నే పెద్ద సత్తిరెడ్డి, జిన్నే చిన్న సత్తిరెడ్డి,పోలే బోయిన గోపయ్య, దొంతిరెడ్డి వెంకట్రాంరెడ్డి, అవిరెళ్ల రామచంద్రయ్య, దొంతిరెడ్డి చిన్నారెడ్డిలు కలిసి ఉద్యమ రూపకల్పన చేశారు. పాములపాడు, ఆమనగల్లు, రావులపెంట గ్రామంలో బహిరంగ సభలు జరిపి ప్రజలను చైతన్యం చేశారు. దీంతో సాయూధ రైతాంగ పోరాటానికి సూత్రధారులు చల్లా సీతారాంరెడ్డి అని గుర్తించి పట్టుకోవడానికి నిజాం సైన్యం ప్రయత్నించింది. చైతన్యవంతులైన నాటి తెలంగాణ సాయుధ రైతాంగ యోధులు తిరగబడడంతో తోకముడిచి పారిపోయారు. నాటి తోపుచర్ల పిర్కాలో నిజాం నవాబుని ఎదిరించిన ఘనత వేములపల్లి మండలంలోని రావులపెంట దళానికి దక్కింది.

సాయుధ పోరాటానికి సంబంధంలేని పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్

- రైతాంగ సాయుధ పోరాటానికి పలివెల గ్రామం నాంది
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

సాయుధ పోరాటాలకు సంబంధం లేని పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలోని పలివెల గ్రామంలో సాయుధ రైతాంగ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా చిన్న కొండూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం



చేసిన సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ చరిత్రను వక్రీకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని, దాన్ని తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటమే తెలంగాణ సమాజాన్ని మార్చిందని, కమ్యూనిస్టులు రక్త తర్పణం చేసి లక్షలాది పేద రైతులకు పంచిన చరిత్ర. ఈ చరిత్రను బీజేపీ హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరణ చేసే కుట్ర పండుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి ఇవాళ సమైక్యం పేరుతో నిర్వహించడం, తెలంగాణ సమాజాన్ని మోసం చేయడమేనని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో అమరులైన వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పలివెల గ్రామం రజాకార్లకు వ్యతిరేకంగా పలివెల గ్రామంలోని ఎంతోమంది సాయుధ పోరాట యోధులు నాంది పలికారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, పూల శ్రీను,వేముల లింగుస్వామి, సాగర్ల మల్లేష్, ఐలయ్య, బీసీ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ , రాములు, వరికుప్పల బోడయ్య, జే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



క్రీడలు శారీరక దృఢత్వమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని, ఆత్మ స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్జీ కళాశాల మైదానంలో కేబీఆర్ క్రెడిట్ కప్ సీజన్ 2ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మొత్తం 40 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్‌లో నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారని, కేబీఆర్ కప్‌తో పాటు మొదటి బహుమతి 80,116 రూపాయలు, ద్వితీయ బహుమతి 40,116 రూపాయలను అందివ్వనున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌లు షీల్డులు అందించనున్నారని నిర్వాహకులు ఆసిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డ్రెయిన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బందికి సూచించారు. శుక్రవారం పట్టణంలోని డ్రెయిన్ నిర్మాణ పనులను, తదితర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. హరిత శుక్రవారంలో కార్యక్రమంలో భాగంగా నెంబర్ 5 మహిళా ప్రాంగణం రోడ్‌లో గల మున్సిపల్ నర్సరీలో చెట్లను నాటి వాటికి నీరు పట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఏసీబీ నాగిరెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రదీప్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.



22న కల్లుగీత కార్మికుల మహాధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న హాలో గీతన్న... చలో హైదరాబాద్ నినాదంతో కల్లుగీత కార్మికుల మహా ధర్నా ఇందిరాపార్కు వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, కల్లుగీత కార్మికులందరికీ వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య, నాయకులు మాడ రాములు, వనం లింగయ్య, బంటు వెంకన్న, బంటు రామారావు, పతని శ్రీనివాస్, గిరిజన సంఘం జిల్లా నాయకులు వినోద్ నాయక్, పుల్లెంల శ్రీకర్, భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని, సీపీఎస్ విధానాన్ని కూడా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం టాప్రా ఆధ్వర్యంలో జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ నల్లగొండ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎఫ్ఆర్‌డీఏ (పీఎఫ్ఆర్‌డీఏ)చట్టం ప్రకారం ఈపీఎస్, ఎన్.పీ.ఎస్, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని, ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9వేలు చెల్లించాలని, హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌లో ఎదురవుతున్న సమస్యలను, ఇతర సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండీ. అబ్దుల్ ఖాదర్, నల్లగొండ డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్‌ను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనం, నిత్యవసర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. హాస్టల్లో పరిశుభ్రత విషయంపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం చూశారు. కాగా గురువారం ఏడుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి హాస్టల్లో పరిశుభ్రత పాటించాలని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా వార్డెన్లు విధులు నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్లో విద్యార్థినిల అస్వస్థత విషయంపై వివరాలు సేకరించామని తెలిపారు. ఒక విద్యార్థినికి గతంలో అపెండెక్స్ ఆపరేషన్ అయిందని కొంత కడుపునొప్పితో బాధపడుతుందని తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థినిలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నట్టు దృష్టికి తీసుకు వచ్చారని వారికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ అహల్య, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

మంత్రిని కలిసిన సూర్యాపేటరూరల్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ
నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఇటీవల నూతనంగా ఎన్నికైన సూర్యాపేట మండలం ప్రెస్ క్లబ్ కమిటీ శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించింది.ఈ సందర్భంగా మంత్రి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించారు.అనంతరం సూర్యాపేట రూరల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సాక్షి నరేందర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస క్లబ్ గౌరవధ్యక్షలు సాంబాచారి, ఉపాధ్యక్షులు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి రామాచారి, ట్రెజరర్ నాగరాజు, సభ్యులు మానక సైదులు,చింత సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి
నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

శాంతి సామరస్యాలకు ప్రతీక మన సూర్యాపేట జిల్లా అని,అందరూ సోదరభావంతో కలిసి మెలిసి గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని డీఎస్పీ నాగభూషణం శుక్రవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని, మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. ఉత్సవాలను భక్తిభావంతో జరుపుకోవాలన్నారు. సోదరభావం అనేది తెలంగాణ రక్తంలోనే వుందని అన్నారు. గణేష్ మండపాలు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయవద్దని, వాహనాలకు దారి వదలాలని కోరారు.నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో రూరల్ సీఐ వై.అశోక్‌రెడ్డి, రూరల్ ఎస్సై సాయిరామ్, వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే
నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు సంబంధం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు విమర్శించారు శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవంగా భాగంగా మండల కేంద్రంలోని ఇండ్ల మల్సూరు స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు.బస్టాండ్ కేంద్రం వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకత్వంలో సాగిన పోరాటాల మూలంగానే ప్రజలకు దోపిడి పీడనాల నుండి విముక్తి కలిగిందన్నారు.నిజాం పాలనలో భూములన్నీ దొరలు జాగీర్‌దార్లు, జమీందార్ల చేతుల్లో ఉన్నందున వారికి వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం సాగించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచడం జరిగిందన్నారు. సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని,బీజేపీ వాస్తవచరిత్రను వక్రీకరిస్తుందని విమర్శించారు.అంతకుముందు పార్టీ సీనియర్ నాయకులు గుంటగాని ఏసు పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ములుగూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య,కె.గోపయ్య,చర్లపల్లి మల్లయ్య, బి.లచ్చీరాం,కిన్నెరపోతయ్య, కె.సత్యనారాయణ, జి.కృష్ణ, బూడిద లింగయ్య, గ్రామకార్యదర్శి దోసపాటి శ్రీను, అండం వెంకటమ్మ, మేకల పుష్ప, నాగమ్మ, గురుజాల గంగాధర్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

తుంగతుర్తి : భూమికోసం,భుక్తి కోస ం,వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని,ఆ పోరాటానికి వారసులు ఎర్రజెండా, కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో శనివారం నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ మేరకు తెలంగాణ సాయుధ పోరాటంలో సుమారు 3000 గ్రామాలలో 10 లక్షల మందికి భూమిని పంచి 4,000 మంది అమరులైనరని వారిని వారిని స్మరించడం కోసం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.డివిజన్ పరిధిలోని అన్ని మండలాల కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, ఓరుగంటిఅంతయ్య,ఎల్లయ్య,విష్ణుమూర్తి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


మోతెలో...



తుంగతుర్తిలో...



'శ్రీ రాఘవేంద్ర'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు
నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ 1995 లో కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు మండలంలో అత్యుత్తమ ఫలితాలతో ఒక తిరుగులేని శక్తిగా రాఘవేంద్ర కళాశాల పేరొందుతుందన్నారు.విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, అలాగే పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందన్నారు.అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలను జిల్లా స్థాయిలో నిలబెట్టాలని కోరారు. కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోనే జనరల్,వొకేషనల్ కోర్సులు నడుపుతూ ప్రతి సంవత్సరం అత్యుత్తమ మార్పులు సాధిస్తున్న కళాశాల శ్రీ రాఘవేంద్ర అన్నారు.అత్యుత్తమ, సుదీర్ఘమైన అనుభవం కలిగిన అధ్యాపక బృందం, పటిష్టమైన విద్యా ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్‌విద్యను అందిస్తున్నామని తెలిపారు.వైస్‌ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ మంచి హోదా, గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమన్నారు. చదువే జీవితానికి మంచి విలువ అని అన్నారు.అనంతరం ఇంటర్ మొదటి,ద్వితీయ విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినులు గిరిజన డ్యాన్స్ ప్రదర్శనలతో పలువుర్ని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, వీరన్న, సైదులు, లింగయ్య, యాకన్న, సురేందర్, శంకర్, మౌనిక,విక్రమ్, యాకుబ్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి
నవతెలంగాణ-కోదాడరూరల్

వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలో సనా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విగ్రహానికి పూజలు చేసి స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గణేష్ నవరాత్రులు ఐక్యతకు ,సోదర భావాలకు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలన్నారు.ఈ సందర్భంగా సన యూత్ ఆధ్వర్యంలో కోలాహలంగా వినాయక విగ్రహాన్ని సనా కళాశాల వరకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో సన యూత్ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి తల పగలగొట్టిన ఉపాధ్యాయుడు
నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులను కన్నబిడ్డలుగా చూసుకోవాల్సిన ఉపాధ్యాయుడు ఆవేశంతో విచక్షణ కోల్పోయి పక్కనే ఉన్న కర్రతో విద్యార్థి తలపై బలంగా కొట్టడంతో విద్యార్థి తల పగిలి గాయమైన సంఘటన మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మైనారిటీ గురుకుల పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు జానీ రాత్రి విధులు నిర్వర్తించాడు.ఈ క్రమంలో ఉదయం ఆరు గంటలకు విద్యార్థులందర్నీ కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం మేల్కొలిపాడు. దీంతో ఆరో తరగతి చదువుతున్న సిరాజ్‌కు అస్వస్థతగా ఉండడంతో లేవకపోవడంతో ఆగ్రహించిన ఉపాధ్యాయుడు జానీ పక్కనే ఉన్న కర్రతోతలపై కొట్టడంతో తల పగిలి రక్తం కారడంతో గాయపడ్డాడు.దీంతో విద్యార్థిని ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయివేట్‌హాస్పిటల్‌కు తరలించగా రెండుకుట్లు వేసి ప్రథమచికిత్స చేసి పంపారు.ఈ విషయంపై ప్రిన్సిపాల్ ఉమారెడ్డిని వివరణ కోరగా నిద్రను మేల్కొలే సమయంలో ఉపాధ్యాయుడు చిన్న విషయానికి



రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకుకు తీవ్రగాయాలు
నవతెలంగాణ-తుంగతుర్తి

ఆగి ఉన్నలారీని ఓ బైక్ ఢీకొని మహిళతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. నాగారం మండలం పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన ఆకుల అఖిల్ తండ్రి సత్తయ్య పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై తల్లీ తో తుంగతుర్తి వచ్చి పని ముగించుకొని స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల సమీపంలోకి రాగానే రోడ్డుపై ఆగి ఉన్న లారీనీ గమనించని అఖిల్ అతివేగంతో లారీని వెనక నుంచి బలంగా ఢీకొట్టాడు. అఖిల్‌కు తీవ్ర గాయాలు కాగా తల్లికి స్వల్ప గాయాలయ్యాయి.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గృహలక్ష్మీ పథకంలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన గృహలక్ష్మీ పథకంలో రాజకీయ జోక్యాన్ని నివారించి అర్హత కలిగిన లబ్దిదారులను ఎంపిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.దళితబంధు, బీసీ కులాలకు లక్ష రూపాయలు ఎంపికలో అవకతవకలు జరిగాయని కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే కట్టబెట్టారని విమర్శించారు.భవిష్యత్‌లో ఎంపిక చేసే గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్య నివారించి అధికారుల చిత్తశుద్ధితో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో వేలాది మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్న అధికారులు సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నారసాని వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్టారెడ్డి, అనంతగిరి మండల కార్యదర్శి కొండమడుగుల వెంకటేశ్వర్లు, గట్టు లింగయ్య, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటను పర్యావరణహిత పట్టణంగా తీర్చిదిద్దుకుందాం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎప్పటిలాగే ఈ వినాయక చవితికి కూడా మట్టి విగ్రహాలను పెట్టుకుని పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుదామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి విగ్రహాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు.సూర్యాపేటను పర్యావరణ హితమైన పట్టణంగా తీర్చిదిద్దుకుందామని చెప్పారు. తడి,పొడి చెత్తలో సూర్యాపేటకు ఇప్పటికే జాతీయ స్థాయి గుర్తింపు దక్కిందని చెప్పారు. ప్లాస్టిక్ నివారణ విషయంలో కూడా సూర్యాపేట ముందుండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మానవాళికి ప్లాస్టిక్‌తో ముప్పు పొంచి ఉన్నదని, ప్లాస్టిక్ నివారణ కోసం మనం చేయగలిగిన మేలు చేయాలని సూచించారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం వల్ల నీరు కాలుష్యం అవుతుందని, ఆ నీటితో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు, భూమి, గాలి కలుషితమై క్యాన్సర్ వ్యాధులు వస్తాయని, అందుకే మట్టి విగ్రహాలు పెట్టుకోవాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. 9ఏండ్లుగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ జరుగుతున్నదని చెప్పారు.న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ రామనుజులరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాలు అమలు చేయాలి
నవతెలంగాణ-కోదాడరూరల్

దేశంలో న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాలను అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధుశరత్ బాబు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామకు చెందిన అడ్వకేట్ రాజు పై గురువారం అక్కడి సీఐ దురుసుగా ప్రవర్తించడంతో అసభ్య పదజాలంతో దూషించారు. ఈసంఘటన కు నిరసనగా శుక్రవారం పట్టణంలోని కోర్టులో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి జానీపాషా,కార్యవర్గ సభ్యులు చలం, నాగరాజు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్‌రెడ్డి, వెజెళ్ల రంగారావు, సిలివెరు వెంకటేశ్వర్లు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు,అక్కిరాజు యశ్వంత్, పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు
నవతెలంగాణ-గరిడేపల్లి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ విమర్శించారు. మండలపరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.సాగర్ డ్యామ్‌లో నీళ్ల లేక రైతులు బోర్లు బావుల కింద నాటు పెట్టి కొన్ని రోజులు వర్షాలు లేక చాలా మంది రైతులు పట్ల నష్టపోయారనిఅన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు భీమా పథకాన్ని అమలు అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. రూ.240కే యూరియా సప్లయి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పిచ్చిరెడ్డి, చింతల సీతారాములు, జీలకర్ర పెంటయ్య, నాగలి రాంబాబు, రేవూరి హుస్సేన్, సీహెచ్ సైదులు, నంద్యాల జానకమ్మ, రాగూర్, కృష్టారెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ మహిళల వ్యవస్థాపకతఅభివృద్ధి నైపుణ్యాలపై అవగాహన
నవతెలంగాణ-గరిడేపల్లి

సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్ హైదరాబాద్‌కి చెందిన బీఎస్సీ, డిగ్రీ కోర్సు ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలంలోని మహిళలకు వ్యవస్థాపకత అభివృద్ధి నైపుణ్యాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ మహిళలకు అంతర్గత అలంకరణ అంశాల గురించి రోజువారీ వినియోగ వస్తువులు ఎలా చేసుకోవాలని చేసి చూపించారు. ఇందులో భాగంగా పెన్, ఫోన్‌హోల్డర్, మల్టీపర్పస్, బ్యాగ్, జ్యూయలరీ బాక్స్, వాల్‌పెయింటింగ్, జ్యూట ప్లాంట్, వాల్ హంగింగ్, కిచైన్ ఎలా చేసుకోవాలని నేర్పించారు. ఈ కార్యక్రమానికి మహిళలు ఉత్సాహంగా పాల్గొన్ని నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు రేణుక, సైదమ్మ, నాగమ్మ, సుధ, పద్మ లక్ష్మీ సుభద్ర, మాధవి, వనజ, లింగమ్మ, మంగమ్మ, రావేస్ విద్యార్థులు శ్వేత, స్నేహ, సింధూజ, అక్షిత, హర్షిత, మధుమిత, రజిత, నాజ్నీన్, పుష్ప పాల్గొన్నారు.



వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని శాసనసభ్యులు గొల్ల మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని వేమూరి సుధాకర్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఆశా కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కరోనా కాలం నుంచి ఈనాటి వరకు వైద్య సిబ్బంది సేవలు వెలకట్టలేని వన్నారు.గ్రామాలలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసి సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రతి జిల్లాలో అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక తీసుకున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వంద పడకల ఆస్పత్రిని ప్రజల చిరకాల కోరిక మేరకు తీసుకొచ్చామన్నారు.జిల్లా ఆయుష్మాన్ భవ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ ఐదేండ్లు దాటిన ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భవ కార్డులు జారీ చేయాలని, 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి టెలి కన్సల్టేషన్లు నిర్వహించాలని, గ్రామాలలో ఆశా కార్యకర్తలు మధుమేహం, అధిక రక్తపోటు పై మరింత అవగాహన పెంచాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఎ. సికిల్ సెల్ అనీమియా వ్యాధిగ్రస్తులకు నడిగూడెం, హుజూర్‌నగర్‌లో ప్రత్యేక రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆశా కార్యకర్తలకు ఆయుష్మాన భవ కార్యక్రమంపై శిక్షణ నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న , డాక్టర్ సనా, నెమ్మాది దేవమణి ప్రకాష్‌బాబు, సాంబశివరావు, యాతాకుల మధుబాబు, పద్మ, సబిత, వెంకటనారాయణ, సురేంద్ర, రాము, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.





వారోత్సవాల సభను జయప్రదం చేయాలి
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల 75వ వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16న సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో చింతలపాలెంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రైతాంగ పోరాటానికి సంబంధం లేన బీజేపీ, ఆర్ఎస్ఎస్ వారు విమోచన పేరుతో రాజకీయ లబ్ది పొందేందుకు తెలంగాణ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా ప్రచారం చేయడం వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఈ బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తంగిళ్ళ వెంకటచంద్ర , తుమ్మకొమ్మయోన,జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, చింతకుంట్ల వీరయ్య, తురక వీరయ్య, చింతకాయల పర్వతాలు, చందాల బిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, శీలం సాంబయ్య ,సిద్దుల వెంకటయ్య, సాంబయ్య, మీసాల వీరబాబు, నూకల లక్ష్మీనర్సింహ,పాశం వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి పాల్గొన్నారు.

ఇండియా స్వచ్ఛత లీగ్ 2.0పై అవగాహన
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని జిల్లా పరిషత్, స్థానిక పాఠశాలలో ఇండియా స్వచ్ఛత 2.0 కార్యక్రమం గురించి మునిసిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్మెన్ నిడిగొండ వెంకటేశ్వర్లు ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఇంజనీరు రాజశేఖర్ మాట్లాడారు.తడి,పొడి చెత్తను వేరు చేయడం, హోంపోస్ట్ తయారీపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.పట్టణంలో వాలంటీర్లుగా రిజిస్టర్ కాబడిన ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల సహకారంతో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా 21 వ వార్డు కౌన్సిలర్ గాయత్రి భాస్కర్ విద్యార్థులకు జూట్ బ్యాగ్రౌండ్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ సైదులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






శాంతి సామరస్యాలకు ప్రతీక సూర్యాపేట జిల్లా
- గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి
- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

శాంతి, సామరస్యానికి ప్రతీక మన జిల్లా ప్రతిఒక్కరూ సోదరభావంతో కలిసి మెలిసి గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.జిల్లాలో ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని కోరారు. మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని, మండపాల వద్ద డిజెలకు అనుమతి లేదని ఆయన పేర్కొ న్నారు.ఉత్సవాలు భక్తిభావంతో జరుపుకోవాలన్నారు.ఆన్‌లైన్ అనుమతి కోసం ఈ లింక్ https:// policeportal. tspolice. gov.in/ index.htm ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.మండపాలు ఏర్పాటు చేసే స్థలం పబ్లిక్ స్థలమైతే సంబంధిత గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ అనుమతిపత్రం తీసుకోవాలని కోరారు.ప్రవేట్ వ్యక్తుల స్థలమైతే స్థలం యొక్క యజమాని అనుమతి పత్రం తీసుకోవాలని, ఉత్సవాలు ముగిసే వరకు ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు మండపాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు.భక్తులు వచ్చిపోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించొద్దు. విద్యుత్ శాఖ అనుమతి ఉండాలన్నారు. వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయొద్దు.ఇతరులను రెచ్చగొట్టే విధంగా, వివాదాస్పదంగా మండపాల వద్ద ప్రసంగాలు చేయొద్దన్నారు.మండపాల వద్ద భక్తి సంబంధిత పాటలు మాత్రమే ప్రసారం చేయాలన్నారు.అవాంఛనీయ సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. నిర్ణీత సమయంలో మాత్రమే మైక్ లు పెట్టాలని, ఉ.6 గంటల నుండి రాత్రి 9 గంటలకు నిర్ణీత వాల్యూంలో మాత్రమే వాడాలన్నారు.డీజేలకు, బాణాసంచాకు అనుమతి లేదన్నారు.



సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుర్కపల్లి



ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుశీల రవీందర్ నాయక్ కోరారు. మండలంలోని వాసులమర్రి గ్రామానికి 5, కొండాపూర్ 13 లబ్ధిదారులకు ప్రభుత్వ గొర్రెలు పంపిణీ పథకం ద్వారా ఒక్కొక్కరికి 21 గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తుల వారు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పలుగుల నవీన్, సర్పంచ్ ఆంజనేయులు, మల్లేశ్, మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్, సిబ్బంది రాఘవేందర్, శంషాద్దీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెట్ పరీక్ష

జిల్లా కలెక్టర్ టీ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్స్ స్కూల్, సెయింట్ ఎలిజిబెత్ పాఠశాలలలో నిర్వహించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. పేపర్-1కు సంబంధించి 2,976 మంది విద్యార్థులకు గానూ 2,385 మంది (80.14%) హాజరైనారని, పేపర్-2కి సంబంధించి 2,282 విద్యార్థులకు గానూ 2,557 మంది (90.61%) హాజరైనారని అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.

సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం లక్షల ఎకరాల భూమి లేని పేదలందరికీ పంచి వేలాది గ్రామాల ను విముక్తి చేసిన నాటి వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడానికి నిర్వహిస్తున్న సాయిదా పోరాట వారోత్సవాలను ప్రజలు జయప్రదం చేయాలని నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వ్యతిరేకిస్తూ బీజేపీ చేస్తున్న దుష్ప్రచారలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. గుతుపల సంఘాల నుంచి తుపాకుల వరకు సాయుధ పోరాటం సాగిందని అప్పట్లో నిజం జాగీదారి భూస్వాముల పేర్ల మీదనే భూములు ఉండేవని వారికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ పోరాటం మొదలుపెట్టారని నాలుగు ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్న ఐలమ్మను చూసి ఓర్వలేక విసునూరు రామచంద్రారెడ్డి దేశముకు ఆమెను అనేక ఇబ్బందులు పెట్టినా భయపడకపోవడంతో కోర్టులో కేసులు వేసి ఇబ్బంది పెట్టారన్నారు అయిలమ్మ పండించిన పంటను దోచుకెళ్లేందుకు రామ్ చంద్రారెడ్డి ప్రయత్నం చేస్తే ఆమెకు అండగా ఎర్రజెండా పార్టీ నిలబడి పోరాటం చేసిందని అలా నిజాం రజాకారులను భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కమ్యూనిస్టులు ప్రజలకు అండగా నిలిచి పెత్తందారుల 10 లక్షల ఎకరాల భూముల్లో ఎర్రజెండా పార్టీ పేదలకు పంచిపెట్టిందన్నారు ఎర్ర జెండా పట్టుకొని కడవెండిలో ఉద్యమాలు చేస్తున్న దొడ్డి కొమరయ్యను నిజం రజాకారులు కాల్చి చంపారని తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి సంబంధం లేని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తుందని విమర్శించారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించేందుకు బిజెపి కుట్ర పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ తెలంగాణలో దున్నుకునే వారికి భూమి పచాలని పెట్టి చాకిరి నుంచి విముక్తి కావాలని నిజం రాచరిక వ్యవస్థను కూల్చేందుకు రైతంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టులు నాయకత్వంలో జరిగిందని మూడువేల గ్రామాల భూస్వాముల నిరంకుశల పాలన నుంచి విముక్తి చేసి లక్షల ఎకరాలు పంచింది కమ్యూనిస్టులేనని 4000 మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగం చేసి తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన సమర గీతం పాడాలని ఇంతటి మహత్తర పోరాటానికి బిజెపి మతం మకిలి అనిపించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు సాయుధ పోరాటం మతాల మధ్య జరిగిన ఘర్షణ కాదని దోపిడీదారులైన భూస్వాములు అరాచకాలకు వారికి అండగాలినిచ్చిన నిజాం నవాబుకు వ్యతిరేకంగా దోపిడీకి అణిచివేతకు గురవుతున్న హిందూ ముస్లింలు ఐక్యంగా సాగించిన పోరాటమని వారు అన్నారు అని విసునూరు దేశ్ముఖ రామచంద్రారెడ్డి జన్నారం ప్రతాపరెడ్డి తదితరుల జమిందార్ల దౌర్జన్యాలను ఎదిరించి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి దొడ్డి కొమురయ్య ఐలమ్మ లాంటి ఎందరో మహనీయులు పోరాడారన్నారు.

'గంధమల్ల రిజర్వాయర్లో తట్టెడు మట్టి తీయలేదు'

ఎమ్మెల్యే గొంగిడి సునీత ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే గొంగిడి సునీత వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఎగ్బాల్ డిమాండ చేశారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ బస్టాండ్ చౌరస్తా వద్ద శుక్రవారం గోడపత్రికల ఆవిష్కరించి మాట్లాడారు. 2018 గత సాధారణ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత తనను ఎన్నికల్లో గెలిపిస్తే, ఆలేరు ప్రాంత ప్రజల సాగు త్రాగునీటి అవసరాల కోసం గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని, ఆలేరులో ఉన్నటువంటి 30 పడకల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలతో ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, ఆలేరును రెవెన్యూ డివిజన్ గా అభివృద్ధి చేస్తామని, ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని హామీలిచ్చి ఇప్పుడు వాటి ఊసేలేదని అన్నారు. ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ గంధ మల్ల రిజర్వాయర్లో తట్టెడు మట్టి తీయలేదని ఎద్దేవా చేశార్చు రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ కేంద్రాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసినప్పటికీ, ఆలేరులో మాత్రం నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో కాకుండా, యాదిగిరి గుట్ట కు తరలించడం వెనుక కారణం ఏమిటో ఆలేరు ప్రాంతం ప్రజలకు ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్న రైల్వే అండర్ పాస్ నిర్మాణం పూర్తి కావడం లేదని దీనికి ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి కారణమని అన్నారు. ఆలేరు పెద్దవాగు పై బ్రిడ్జిని వెడల్పు చేయకపోవడం వలన అనేక ప్రమాదాలకు కారణం అవుతుందని, ఈ వాగు పై జరిగిన ప్రమాదాల వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయారని,ఎందరో వికలాంగులుగా మారారని , పెద్ద వాగు పై బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపుగా 10 సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఇందులో దాదాపుగా 20 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని, ఆలేరు నియోజకవర్గ ప్రజల అవసరాల కోసం కేటాయించిన వాటా ఎంతనో ఎమ్మెల్యే సునీత నియోజకవర్గ ప్రజలకు తెలుపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మోరిగాడి. రమేష్ ,సూద గాని.సత్య రాజయ్య , నల్ల మాస. తులసయ్య, గణ గాని. మల్లేశం , పిక్క.గణేష్ ,చేన్న .రాజేష్, మాదాని. నవీన్, మిట్ట. శంకరయ్య, మోరిగాడి. అశోక్ ,మోరిగాడి .అజయ్ ,వడ్డేమాన్. బాలరాజు, బొమ్మ కంటి .లక్ష్మీనారాయణ, చౌడబోయిన. యాదగిరి, పొన్నం .లక్ష్మయ్య ,గ్యార. భాస్కర్ ,బండ. శీను, మోడీగారి అంజయ్య, పటేల్ గూడెం .చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

15వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూసమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 15వ రోజు చేరాయి. ఈ దీక్షలో భాగంగా శిక్ష ఉద్యోగుల కేసీఆర్, కేటీఆర్, కవిత, సబితా చిత్ర పటాలు ధరించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కమిటీ జేఏసీ అధ్యక్షులు మంగ పండరి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 16 సంవత్సరాలుగా విద్యా శాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వడం లేదని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేస్తానని చెప్పినప్పటికి నేటికీ రద్దు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా కమిటీ నాయకులు నాగార్జున శ్రావణ్, రవి, స్వామి, తిరుపతి, యాదగిరి, మోహనా చారి, శ్రీనివాస్, వెంకటేష్, చందర్, బిక్షపతి, మహేష్, బసవ లింగం, రాములు, శివరంజని, కవిత, చైతన్య సునీత, స్వప్న, నవిత, రేణుక, కిరణ్, భవాని, సంజీవ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీను

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగ శ్రీనుయాదవ్ అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి జిల్లా ప్రధానకార్యదర్శిగా శుక్రవారం నియమితులయ్యారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన అఖిల భారత యాదవ మహాసభయాదాద్రి జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యంయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్ హాజరై జిల్లా ప్రధానకార్యదర్శిగా శ్రీనును నియమించి నియామకపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, జిల్లా యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్, పురుగుల మల్లయ్యయాదవ్, లెంకల వేణు, అవిశెట్టి స్వామి, జంగ నర్సయ్య, దండెబోయిన వెంకన్న, జంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని జాల గ్రామంలో హైదరాబాద్ చెందిన మెడిసిటీ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 200 మందికి ఉచితంగా పరీక్షలు, హెల్త్ క్యాంప్ నిర్వహించి మెడిసిన్స్ పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల నరసింహులు, కనకయ్య, చెవిటి ఆనందం, కొల్లూరు నరసింహులు, కొల్లూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'రేవంతే సీఎం కావాలి'

అరుణాచలంలో గిరి ప్రదక్షణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డినే ఎన్నిక కావాలని కోరుతూ టిపీసీసీ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు, బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో, ఆలేరు నియోజకవర్గ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు అరుణాచలం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త మోతీరాం తండా సర్పంచ్ బానోతు బిచ్చు నాయక్ , ములకలపల్లి ఎంపిటిసి ప్రతిభ రాజేష్, మండల్ సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ సంఘం నూతన నియామకాలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

అఖిల భారత యాదవ సంఘం యాదాద్రి జిల్లా నూతనంగా ఎన్నికైన వారికి శుక్రవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్తయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్లు నియామక పత్రాలను అందచేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా కంచనపల్లికి చెందిన దేగల పాండు, జిల్లా సాంస్కృతిక ప్రధాన కార్యదర్శిగా వెంకటాపురం చెందిన కొత్త రామచంద్రంకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఇటీవల వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన అరూర్కు చెందిన మర్రి వెంకటేశంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆనంద్, ముక్కెర్ల సతీష్, మహేశ్ ,గొర్ల కాపరులు జిల్లా మాజీ డైరెక్టర్ ఆవుల స్వామి, బండ నరేష్ యాదవ్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

17న తెలంగాణ విద్రోహ దినంగా జరపాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినం ప్రభుత్వం జరపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరటం దేశంలోనే కాక ప్రపంచంలోనే గొప్ప చర్చనీయాంశమయిందని పేర్కొన్నారు. తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కలలు కంటున్న బీజేపీ, ఆర్.ఎస్.ఎస్. మతోన్మాదులు సెప్టెంబరు 17 విమోచన దినం పేరిట తెలంగాణలో విద్వేషాన్ని సృష్టిస్తుందని, మాత సామరస్యాన్ని దెబ్బ తీసేలా చూస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో భువనగిరి డివిజన్ కార్యదర్శి యాక్కిరి .సహదేవ్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు. సిద్దేశ్వర్, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల. సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తూ అంగన్వాడీల నిరసన

నవతెలంగాణ- రాజాపేట

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్నమైన రీతిలో విరాళాల సేకరణ చేపట్టి నిరసన తెలిపారు. అలాగే మోకాళ్ళపై కూర్చొని నిరసన చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించేవరకు సమ్మెవిరమించేది లేదని తెలిపారు. ఈ సమ్మెకి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గిరెడ్డి పద్మ, లక్ష్మి, నిర్మల భవాని తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: అంగన్వాడి టీచర్లు, వర్కర్స్ పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూడడం తగదని, వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, పార్టీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక దీక్ష శిబిరాన్ని శుక్రవారం వారు సందర్శించి, సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు నీల యాదయ్య, వెల్లంకి గ్రామశాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహా, కాంగ్రెస్ పార్టీ సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు సిరిగిరెడ్డి నరసింహా రెడ్డి, పోచబోయిన మల్లేశం, రాపోలు యాదగిరి, రాపోలు వెంకటేశం, జెల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ అధికారుల వేదింపులు అరికట్టాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు సప్న డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి సునీత పాల్గొన్నారు.



రాజాపేట

అలాగే.. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం తెలిపారు. శుక్రవారం ఆయన సమ్మె దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైలారం లక్ష్మి, ముక్కల పున్నమ్మ ,బాలకృష్ణ, ఎండి సునీతన, మంజుల, శ్రీలత, రామన్న, గోవిందమ్మ పుష్ప, రోశమ్మ, పాల్గొన్నారు.

బీబీనగర్: అంగన్వాడీ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షాయదా, ధనలక్ష్మి, శోభారాణి, పద్మ, విశాల, లక్ష్మీ, సుజాత, రేణుక, జయమ్మ, మంజుల, తులశమ్మ, సుజత తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అంగన్వాడి ఉద్యోగులు తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, రమా,లక్ష్మి ,పద్మ ,మంజుల, ఉమా, సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీల నిరసన దీక్ష శుక్రవారం ఐదో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా , జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు,సఫియా బేగం,ఉపేంద్ర,ఉమారాణి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: అంగన్వాడీలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోరిగ సోమలు,కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో వారు మాట్లాడారు.అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీలకు చాలీచాలని జీతాలు చెల్లిస్తూ వారి చేత అదనపు పని చేయించడం సరికాదన్నారు.నెలకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొంగరి మారయ్య, అంగన్వాడి వర్కర్లు నిరూప,వనజ, సావిత్రి, సుజాత, జ్యోతి, వసంత, శశికళ,సుజాత,లక్ష్మి, జ్యోతి,అరుణ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు అంకం శోభ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు 70 వేల మంది ఐదు రోజులుగా వివిధ రూపాల్లో ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులపై కనికరం చూపడం లేదని ఇకనైనా మా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అంబేద్కర్ సెంటర్ నుండి బోనాలతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడి ఉద్యోగులు రాంపల్లి వరలక్ష్మి ,సునీత ,కళ్యాణి ,గడ్డం పాపమ్మ ,సత్యలక్ష్మి ,కల్పనా ,శోభారాణి ,రమాదేవి, శోభ ,సునీత ,జయమ్మఅను రాధా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో అందజేయాలి

డీసీఓ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో అందజేయాలని జిల్లా డీసీఓ శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని సొసైటీని సందర్శించి సొసైటీ అభివృద్ధి కోసం తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్యకు సన్మానం చేశారు. ఈ సంధ్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి బొమ్మలరామారం సొసైటీని సందర్శించానని, నేషనల్ బ్యాంకు ధీటుగా సొసైటీలు కూడా ప్రజలకు బ్యాంకింగ్ రంగ అన్ని రకాల సేవలను అందించుటకు రూపాంతరం చెందాలని, రైతులకు విత్తనాలు ఎరువులు అందజేయాలని అన్నారు. రైతులకు కావలసిన స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అధిక మొత్తంలో ఇచ్చుటకు ప్రతి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ వెంక రెడ్డి, సీఈవో జయేందర్, సిబ్బంది బేతాళ వీరస్వామి, ప్రశాంత్, స్వాతి, కిష్టయ్య, నరసింహులు పాల్గొన్నారు.

ఒక్కో బెడ్‌పై ఇద్దరిద్దరు పేషెంట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విషజ్వరాల కారణంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి పేషంట్లతో కిక్కిరిసిపోతోంది. విషజ్వరాలతో వస్తున్న వారికి సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒక్కో బెడ్‌పై ఇద్దరిద్దరూ చికిత్స పొందాల్సిన పరిస్థితి దాపురించింది. దీనికి తోడు కాంట్రాక్టు కార్మికులు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులగా సమ్మెబాట పట్టారు. దీంతో ఆస్పత్రి ప్రాంగణమంతా వర్ణణాతీతంగా మారిపొయింది. కాగా డీసీహెచ్ఎస్ చిన్న నాయక్ యూనియన్ తో మాట్లాడి వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించాలని తెలపడంతో సిబ్బంది వీధుల్లోకి చేరినట్టు తెలిపారు.

భార్యను చంపిన భర్తకు జీవితఖైదు

నవతెలంగాణ - భువనగిరి

అతి కిరాతకంగా భార్యను నరికి చంపిన వ్యక్తికి జిల్లా కోర్టులో జీవిత ఖైదు శిక్ష పడింది. తల్లి చనిపోయింది తండ్రి జైలు పాలు అయ్యాడు. ఇద్దరు పిల్లలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందే విధంగా పీపీ వంచ దామోదర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపెట్టి కృషి చేశారు.దీంతో ఆ పిల్లలకు ప్రభుత్వము ఇద్దరు పిల్లలకు చెరో ఐదు లక్షల చొప్పున ప్రభుత్వ ఆర్థిక సహాయం ఇప్పించడం జరిగింది.పి పి చేసిన కృషిని పలువురు న్యాయవాదులు శుక్రవారం భువనగిరి బార్ అసోసియేషన్ లో అభినందించారు.

అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సమ్మె

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపాలిటీలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులు శుక్రవారం తెలంగాణ అవుట్‌సోర్సింగ్ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు, ఈ సమ్మెకు పిఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య ,బండారు రవీందర్, బిఎంఎస్ పట్టణ అధ్యక్షులు నల్లమాస వెంకటేష్, టీఆర్ఎస్ కెవి పట్టణ అధ్యక్షులు పాశం మహేష్ మద్దతు తెలిపారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాదరాజు సునీల్ కుమార్, నాయిని శీను, పాశం నరేష్, బర్రె శ్రీధర్ చిట్యాల కుమార్, నరేందర్, సుధాకర్ సహదేవ్ అరుణ్ పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలందాలి

నవ తెలంగాణ-మోత్కూరు

ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ, మైనార్టీ బంధు లాంటి సంక్షేమపథకాలను అర్హులైన పేదలకు అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సుడిమాండ్ చేశారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో శుక్రవారం సీపీఎం సమావేశం మామిడి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా అర్హులను కాదని రాజకీయ నాయకుల జోక్యంతో అధికార పార్టీ కార్యకర్తలనే ఎంపిక చేస్తున్నారని, దీంతో అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పథకాల కోసం పేద ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి మీసేవా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామసభలు నిర్వహించి అధికారులే అర్హులైన పేదలను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపెల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య, మామిడి పద్మ, పైళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలో శుక్రవారం కొలనుపాక రోడ్డు, సంతోషిమాత దేవాలయం వద్దటీ.పీసీసీ రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, బీర్ల. ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేదాటి రామన్న గోత్రనామాలతో పూజలు నిర్వహించి ,అర్చన చేశారు. అంతకుముందు వార్డులోని పలు వీధులలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాన్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సిహెచ్ సునీత, బల్దే. రాములు ,ఎగిడి. మల్లయ్య ,బిజాని. భాస్కర్, శ్రీకాంత్, మల్లేష్,బాబా తదితరులు పాల్గొన్నారు.

చలో తుక్కుగూడ

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించనున్న విజయబేరి సభను విజవంతం చేయాలని ఐఎన్టీయూసీ అధ్యక్షులు దండు నరేష్ కోరారు. శుక్రవారం స్థానికంగా ఆయన ఆటో కార్మికులతో మాట్లాడారు. ఈ సభకు తెలంగాణ తల్లీ సోనియా గాంధీ రానున్నట్టు తెలిపారు.

సాయుధ పోరాట వారోత్సవాల సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లిలో రేపు (ఆదివారం) పిల్లాయిపల్లిలో జరిగే సాయిధ పోరాట వారోత్సవాల సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ కమిటీ సభ్యులు ప్రసాదం విష్ణు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ద్వారానే పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి మంచాల మధు బుగ్గ లక్ష్మయ్య గూడూరు రామ్ రెడ్డి ఉప్పునూతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో హెల్త్ క్యాంపులు

నవతెలంగాణ ప్రత్యేక కథనానికి అధికారుల స్పందన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వాస్పత్రిలో పేషెంట్లకు బెడ్లు దొరకని పరిస్థితి నెలకొందంటూ నవతెలంగాణ దినపత్రికలో శుక్రవారం ప్రత్యేక కథనం రావడంతో జిల్లా వైద్య అధికారులు చలించారు. ఆలేరు పట్టణంతో పాటూ పలు గ్రామాల్లో విషజ్వరాలు విపరీతంగా ప్రభలాయి దీంతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి కిక్కిరిసిపోతోంది. దీంతో వైధ్యాధికారుల అదేశాలతో ఆలేరు మండలంలోని మంత్రపురి, పటేల్ గూడెం, రాఘవపురం, గుండ్లగూడం, గ్రామాలలో హెచ్‌సి వైద్యాధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది హెల్త్ క్యాంపులు నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల అనంతరం, వర్షాలకు వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు, దోమలు అధికంగా పెరగడంతో పాటూ పరిసరాల పరిశుభ్రత కారణంగా జ్వరాలు వస్తున్నట్లు చెప్పారు. మొత్తం 143 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు.

వాసాలమర్రిని ఆగం చేస్తున్న ముఖ్యమంత్రి

స్థానిక ఎమ్మెల్యేకు సంపాదనపైనేదృష్టి

బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తాను దత్తత తీసుకున్న తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామాన్ని పూర్తిగా ఆగం చేస్తున్నాడని ఆ గ్రామంలో ఇండ్లను కూల్చి కనీసం ఇప్పటివరకు బాత్రూంలో అయినా నిర్మించలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు శుక్రవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి కొండాపూర్ గ్రామాల నుండి సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ వాసాలమర్రి కొండాపూర్ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఫామ్ హౌస్ కోసం వాసాల మరిన్ని నాశనం చేశాడన్నారు.అన్ని ఇల్లు కూల్చి ప్రజలను రోడ్ల పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే కూడా తన సంపాదన పైనే దృష్టి సారించింది తప్ప ప్రజా సమస్యలపై పట్టించుకోవడంలేదన్నారు.

ఈ కార్యక్రమంలో బాక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడభాస్కర్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దానవత్ శంకర్ నాయక్ ,ఎంపీటీసీ మోహన్ బాబు , వాసాలమర్రి గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు,పలుగుల వెంకటేశ్వర్లు ,పలుగుల భూపాల్ ,జనార్దన్ ,నర్సింలు ,పోతరాజు బాబు ,దొమ్మాట రాజు ,తదితరులు పాల్గొన్నారు బొమ్మలరామారం మండలం గోవిందా తండా,కేకే తండాల నుండి కూడా సుమారు 80 మంది మహిళలు ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారు.

'ప్రభుత్వ భూమిని కాపాడాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సర్వే నంబర్ 15 లోగల 1 ఎకరం10 గుంటల ప్రభుత్వ భూమిని భూ బకాసురుల నుండి కాపాడాలని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ అన్నారు.

ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోనకొండ కృష్ణ, బొంగు నగేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నరసింహ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఒకటో వార్డు కౌన్సిలర్స్ కొరగోని లింగస్వామి, బత్తుల స్వామి గౌడ్, శ్రీధర్ రెడ్డి, బొంగు మల్లేష్, సుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అబ్దుల్‌అజీజ్‌కు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



నడిగూడెం మండలం వల్లాపురం జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన ఎస్‌కె. అబ్దుల్‌అజీజ్‌ను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య, ఎంపీటీసీ పల్లా నర్సిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ కె.సునీత, ప్రధానోపాధ్యాయులు పి.నాగరాజు, ఉపాధ్యాయులు బి.శ్రీను, పి.మధుసూదన్‌రెడ్డి, విఎల్ఎన్.చారి, కె.ఆండాలమ్మ, ఎస్‌కె.జరీనా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-నాగారం



అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని టెక్నో డిడ్ ఐటీ కంపెనీచైర్మెన్ వంగూరి దామోదర్ అన్నారు శుక్రవారం నాగారం మండలపరిధి లోని ఫనిగిరి స్టేజ్ వద్ద ఏర్పాటు చేస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు టెక్నో డిడ్ ఐటీ కంపెనీ చైర్మెన్ వంగూరి దామోదర్ రూ.20 వేల ఆర్థికసాయాన్ని నిర్వాహకులు బుక్కరాజు తిరుపతికి అందజేశారు..ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బుక్కరాజు తిరుపతి తిగుళ్ల నరసయ్య,గంట సోమిరెడ్డి,వంగూరి సోమయ్య, వంగూరి అబ్బులు,ఎలా పాపయ్య,వంగూరు వెంకటయ్య,పేరాల గోపి,వంగూరి సందీప్,తిగుల్లా శేఖర్,బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ... అధికారుల వేధింపులు

- సెంటర్ల తాళాలు ఇవ్వాలని ఒత్తిళ్లు
- తాళాలు పగలగొట్టి ఆర్పీలకు అప్పగింత
- సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర
- పట్టు వీడని అంగన్వాడీలు
- కొనసాగుతున్న సమ్మె

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని తదితర ప్రధాన డిమాండ్‌లతో నిరవధిక సమ్మె బాట పట్టారు. సమ్మె చేస్తున్నట్టు గతంలోనే సంబంధిత అధికారులకు నోటీసులు అందజేశారు.సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె సాగుతుండగా సమ్మెను విచ్ఛినం చేసేందుకు ఐసీడీఎస్ అధికారులు కుట్రలు చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలు తెరవాలని, సెంటర్ల తాళాలు ఇవ్వాలని, లేకపోతే తాళాలను పగలగొడతామని హెచ్చరిస్తున్నారు. చాలా చోట్ల కేంద్రాల తాళాలను పగలగొట్టి పౌష్టికాహారాన్ని ఆర్పీలకు బాధ్యత అప్పగిస్తున్నారు. మరి కొన్నిచోట్ల తాళాలను పగలగొట్టకుండా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని వార్డు ప్రజలు అధికారులను అడుగుతున్నారు. ప్రజల నుండి వ్యతిరేకత వస్తుండడంతో తాళాలు ఇవ్వాలని అంగన్వాడీలపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. సూపర్వైజర్లు ఇదే పనిగా ప్రతిరోజు అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ఫోన్ చేసి ఒత్తిడి చేస్తుండడంతో అంగన్వాడీ సిబ్బంది మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు నిత్యం ఫోన్ చేసి వేధిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే కలెక్టర్ ఆదేశానుసారం కేంద్రాలను తెరిచి ఆర్పిలకు బాధ్యత ఇస్తున్నామని ఐసీడీఎస్ అధికారులు పేర్కొంటున్నారు.మరికొన్ని చోట్ల కేంద్రాలు తెరిచినట్లు తప్పుడు రిపోర్టులు ఉన్నతాధికారులకు సమర్పిస్తున్నారు. కేంద్రాలు తెరవకపోయినా తెరిచినట్లు సోషల్ మీడియా వేదికగా చూపిస్తూ మిగిలిన అంగన్వాడీ సిబ్బంది కూడా కేంద్రాలను తెరవాలని మభ్యపెడుతున్నట్టు అంగన్వాడీలు ఆరోపిస్తున్నారు.

సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర

అంగన్వాడీలు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే వారిలో అనైక్యతను దెబ్బతీసేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్న కొంతమంది అంగన్వాడీ టీచర్లు ఆయనతో సెంటరు తెరిపించినట్లు కల్పితం చేయించి సెంటర్లు తెరిచినట్లు ఆన్‌లైన్‌లో, గ్రూపులో పోస్ట్ చేస్తూ అంగన్వాడీలను ఆందోళనకు గురి చేస్తున్నారు. కొన్నిచోట్ల అంగన్వాడీ సెంటర్లు తెరవకపోయినా టీచర్ల నుండి టి హెచ్ ఆర్‌టిహెచ్‌ఆర్ రిపోర్టులు రోజువారీగా వస్తున్నాయని వారు వీధుల్లో ఉన్నట్లు సృష్టిస్తూ మీ పరిధిలో ఉన్న సెంటర్లను కూడా తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూపర్‌వైజర్లపై ఉన్నత అధికారులు ఒత్తిళ్ల చేస్తున్నారు. దీంతో సూపర్‌వైజర్లు సెంటర్లు తెరవాలని, లేకపోతే తాళాలు ఇవ్వాలని, కనీసం రోజువారి టిహెచ్ఆర్ రిపోర్ట్ అయినా ఇవ్వాలని అంగన్వాడీ సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చి మనోవేదనకు గురి చేస్తున్నారు. అంగన్వాడీ సిబ్బందిలో ఐక్యతను దెబ్బతీసి సమ్మె విచిన్నం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార వేధింపులను భరించలేక అంగన్వాడీ సిబ్బంది మనస్థాపన గురవుతున్నారు. శాంతియుతంగా సమ్మె కూడా చేయనివ్వరా... బాపట్ల ఎందుకు ఇంత వివక్ష అని ఆందోళన చెందుతున్నారు.

మమునస్తాపానికి గురవుతున్నాం-సాయి సుజిత అంగన్వాడీ టీచర్



సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తే అధికారుల వేధింపులు అధికమవుతున్నాయి. రాత్రి 12 గంటల వరకు ఫోన్లు చేస్తూ తాళాలు ఇవ్వాలని వేధిస్తున్నారు. సమ్మెలో ఉన్నామని చెప్పిన అధికారులు వినిపించుకోవడం లేదు. ఇవ్వకపోతే తాళాలు పగలగొడతామని బెదిరిస్తున్నారు. రోజు టి హెచ్ ఆర్ రిపోర్ట్ ఇవ్వాలని వేధిస్తున్నారు. అలా ఇస్తే అంగన్వాడి టీచర్లు విధులు హాజరైనట్లు చూపించి అవకాశం ఉంది. దీనివలన అంగన్వాడీలు సమ్మె లో లేనట్లు ప్రభుత్వానికి తప్పుడు ఇస్తున్నారు. అధికారుల తీరుతో తీవ్ర మనోవేదన గురవుతున్నాం. మనస్థాపం చెందుతున్నారు.

అధికారుల వేధింపులు ఆపాలి

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి



సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తామని ఐసీడీఎస్ కమిషనర్ నుండి ప్రాజెక్టు సీడీపీఓ వరకు ముందస్తుగానే సమ్మె నోటీసు ఇచ్చాం. సమస్యలు పరిష్కరించకపోవడంతోనే సమ్మె చేస్తున్నాం. సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడి కేంద్రాలు తెరవాలని అధికారులు వేధించడం సరికాదు. తాళాలు ఇవ్వాలని ఒత్తిడి తీసుకువస్తున్నారు. అధికారుల వేధింపులు ఆపాలి. వేధింపుల వల్ల అంగన్వాడీ సిబ్బందికి ఏమైనా అయితే అధికారులే బాధ్యత వహించాలి.

అలాంటిదేమీ లేదు...సీడీపీఓ. మమత

అంగన్వాడి టీచర్లపై వేధింపులు ఏమిలేవు. కలెక్టర్ ఆదేశానుసారం అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని ప్రయత్నిస్తున్నాం. టీచర్లు రాని సెంటర్ తాళాలు పగలగొట్టి ఆర్పీలకు బాధ్యత అప్పగిస్తున్నాం.. తాళాలు ఇవ్వాలని ఎలాంటి వేధింపులు చేస్తలేం.

ప్రభుత్వాస్పత్రి కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సిందే

- డీసీహెచ్ఓ డాక్టర్ చిన్నా నాయక్
- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు సకాలంలో అందక, పస్తులు ఉండే పరిస్థితినెలకొనడంతో కార్మికులు ఆస్పత్రి ప్రాంగణంలో సమ్మె చేపట్టారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, రావాల్సిన జీతాలతో కూడా కోత విధిస్తున్నారని నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తా కథనానికి డీసీహెచ్ఓ చిన్నా నాయక్ స్పందించారు. శుక్రవారం ఆస్పత్రి ప్రాంగణానికి వచ్చి కాంట్రాక్టర్‌ను పిలిపించారు. కాంట్రాక్టు కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాల్సిందేనని ఆదేశాలు జారీచేశారు. పెరిగిన ధరల కనుగుణంగా జీతాలు పెరగకపోవడం ఒకవైపు అయితే, ఉన్న జీతాలలో కాంట్రాక్టర్ కోత విధిస్తున్నారు. ప్రభుత్వం నుండి వేతనాలు రూ.16,400 జీతం కేటాయిస్తుండగా పిఎఫ్., ఈఎస్ఐ. పోను 12,400 రావాల్సి ఉండగా కాంట్రాక్టర్ కిషోర్ నాలుగు వేలు కోత విధించి, కేవలం 8వేలు మాత్రమే ఇస్తున్నారని కార్మికుల ఆరోపిస్తున్నారని కథనం రాగా పూర్తిస్థాయిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు చెల్లించాలని ఆదేశించారు.పారిశుధ్య కార్మికులు, వార్డ్ బాయ్ లకు కావాల్సిన కనీస సదుపాయాలు ఇవ్వాలని, బాత్రూములు కడగడానికి ఫినాయిల్ , కనీసం చీపురు కట్టలు ఇతర సదుపాయాలు సమకూర్చాలని కాంట్రాక్టర్ ఆదేశించారు. రోగులకు పెట్టె భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మెనో పాటించాలని ఆదేశించారు. పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. దీంతో కార్మికుల సమ్మెను విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిఖిల , సీపీఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, డివిజన్ కార్యదర్శి సహదేవ్,పద్మ సుదర్శన్, నరేష్,మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. శాంతి కుమార్, స్టేట్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ మెడికల్ మెడికల్ హ్యాండ్ హెల్త్ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.బిక్షపతి, సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నర్సింగ్, దిలీప్ పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని 6వ హరితహారం కార్యక్రమంలో భాగంగా 8 వార్డులోని పాత నేరేడుచర్ల ,శాంతినగర్, బట్టువానికుంట, రామాపురం కోట్లగడ్డలోని ఇంటింటికి 5మొక్కలను శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ కొదుమగుండ్ల సరిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణం లో గ్రామాల్లో పెద్ద ఎత్తున సామాజిక అడవులు పెంచాల నే లక్ష్యంతో ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగామొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఎస్‌కె.నజీర్, వార్డు ఆర్పీ గొట్టే శివలక్ష్మి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- స్వచ్ఛందంగానే ఇతర పార్టీల నుండి చేరికలు
- గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుండి వలసలు కొనసాగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని ఆరో వార్డు, ఆలేరు మండలం గోలనుకొండ ,గుండాల మండలం సుద్దాల ,రామారం ,బొమ్మలరామారం మండలం బండకాడిపల్లి గ్రామాల నుండి సుమారు 700 మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుండి స్వచ్ఛందంగా చేరికలు ఉంటున్నాయని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ ,కోన్యాల నరసింహారెడ్డి ,శివరాత్రి నరేష్ , కళ్లెం స్వాతి ,బిట్టు కుమార్ ,ఆలేరు మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,గొలనుకొండ సర్పంచ్ భాగ్య రామచంద్రయ్య ,గుండాల అధ్యక్షులు ఎండి ఖలీల్ రైతుబంధు మండల కన్వీనర్ గడ్డమీద పండరి ,ఎంపీపీ అమరావతి శోభన్ బాబు, జెడ్పిటిసి గోల్కొండ లక్ష్మి ,బొమ్మలరామారం అధ్యక్షులు పొన్నగని వెంకటేష్ ,ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ,బండ కాడపల్లి సర్పంచ్ బూడిది శంకరయ్య పాల్గొన్నారు . పార్టి లో చేరిన వారిలో ఆలకుంట్ల శ్రీను, శివరాత్రి మహేష్ ,కొమ్మరాజుల శ్రీకాంత్ ,గోలనుకొండ నుండి బోడ నరేష్ ,బాకి రాజశేఖర్ ,కాళ్ల నాగార్జున ,సుద్దాల నుండి ఎర్ర నగేష్ ,నక్క రాములు ,ఎర్ర శ్రీశైలం ,రామారం నుండి మల్లెపాక పరశురాములు ,తీగల సతీష్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికలకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలని సీఐటీయూజిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొరిగ సోములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వము మునుగోడు ఎన్నికల సందర్భంగా భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిళ్లు ఇస్తానని వాగ్దానం చేసిందన్నారు.ఇప్పటికీ పది నెలలు అవుతున్న ఏ ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదన్నారు.నిర్మాణ కార్మికులు స్టీలు సిమెంటు ధరలు పెరిగినవి ఇసుక అందుబాటులో లేక పోవడం వల్ల నిర్మాణ రంగము సజావుగా సాగటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కొంగరి మారయ్య,నెల్లికంటి జంగయ్య,కత్తుల శంకరయ్య,కత్తుల గాలయ్య,పంది లింగయ్య,సిరిపంగి యాదయ్య,బోయిన ఐలేష్,కత్తుల గాలయ్య,కత్తుల నరసింహ, మంచాల లింగస్వామి,సుక్క వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



17న సోనియాగాంధీ విజయభేరి బహిరంగసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించనున్న సోనియాగాంధీ విజయభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పూర్తిస్థాయిలో పనిచేసినప్పుడే పార్టీ బలోపేతమవుతుందన్నారు. ఓటరు లిస్టులోని బోగస్ ఓట్లను చూసి అవకతవకలు ఉన్న వాటిని ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లి రద్దు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీహరి, కడగంచి వెంకటేశం, జీంద్రు అంజిరెడ్డి, చీరిక అంజిరెడ్డి, మేకల దేవేందర్‌రెడ్డి, పన్నాల రాజిరెడ్డి, దోర్నాల శ్రీనివాస్, ఏనుగు రవీందర్‌రెడ్డి, నిమ్మల నాగరాజుగౌడ్, ఢిల్లీ చంద్రకళ, రామస్వామి, శోభ, యాస నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాదగోని శేఖర్‌గౌడ్, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచకపోతే సమ్మె

నవతెలంగాణ - భువనగిరి

ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్ కేర్, సూపర్వైజర్ కార్మికులకు వేతనాలు పెంచకపోతే సమ్మె చేస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. యూసఫ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లాస్థాయి సమావేశం గుండు వాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికునికీ రూ. 15600 వేతనం నిర్ణయించి అందులో నుండి 3025 రూపాయలు పిఎఫ్,484 రూపాయలు ఈఎస్ఐ నేరుగా ఆసుపత్రి కార్మికుల ఖాతాలో జమ చేయాలన్నారు. అనంతరం జిల్లా సూపరిటెండెంట్ చిన్నా నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు గుండు వాణి, మెడబోయిన లక్ష్మి, రాచకొండ పుష్ప, దండు సుగుణ, అండాలు, ఇస్తారమ్మ, కృష్ణ, నరసింహ, కృష్ణవేణి, పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి కోరారు.శుక్రవారం మండలకేంద్రంలో సమావేశంసీపీఐ(ఎం) గ్రామ శాఖ అధ్యక్షుడు జంగాల పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధరైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మండల కార్యదర్శి కందుల సుందరమలేశ్వర్‌రెడ్డి, హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శివర్గసభ్యులు ఆర్.మురళీ, నాయకులు ఎర్రబోలు మోహన్‌రెడ్డి, ఎర్రబోలురాంరెడ్డి, ఎస్‌కె.జానిమియా,ఎస్‌కె.మస్తాన్, జి.పుల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, జంగల్మియా, శ్రీను, రామయ్య, సీత, పి.కోటయ్య పాల్గొన్నారు.

సృజనతో ఓటరు చైతన్యం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎన్నికల ప్రక్రియలో యువతను భాగస్వాములను చేసేందుకు.వారి సృజనాత్మకతకు పెద్దపీట వేసేందుకు ఎన్నికల సంఘం వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ ఎస్. వెంకట్రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు నమోదు నుంచి ఓటు హక్కు వినియోగం వరకు యువతను మమేకం చేసేందుకు 'క్రియే-థాన్ 2023' పేరిట పోటీలను నిర్వహించాలని నిర్ణయిస్తున్నారని, తమ ఓటు ఉందో? లేదో? ఈసీ వెబ్సైట్లో పరిశీలించుకునేలా ఆసక్తి కలిగించేలా, తరవాత ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ల చైతన్యవంతులను చేసేలా పోటీనినిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లిషు భాషల్లో పోస్టర్ల రూపకల్పనతో పాటు ఒక నిమిషం నిడివిగల వీడియోలను యువత నుంచి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆ పోస్టర్లు, వీడియోల్లో రాజకీయ పార్టీల గుర్తులు, వ్యక్తులు, పార్టీల రంగులు ఉంటే అనర్హమైనవిగా ప్రకటిస్తుందాని, పోస్టర్లనుటినేరుగా https://tinyurl.com/electioncreathon2023 వెబ్‌సైట్‌కు వీడియోలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసి ఆ లింకును ఇదే వెబ్‌సైట్‌కు ఈనెల 23లోగా పంపాలని సూచించారు.విజేతలకు రూ.20 వేల నగదు బహుమతు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలి



- ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రానున్న శాసనసభ ఎన్నికల్లో తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నందున నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతు తెలుపుతూ కలిసి రావాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం హుజూర్‌నగర్‌లో నూతన గృహప్రవేశం అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ తరపున అనేక రకాల అవకాశాలు ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నారు. నియోజకవర్గంలో అధికార బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల అవినీతి పరాకాష్టకు చేరిందని ఆరోపించారు.నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వంలో తాను ఏదో ఒక పదవిలో ఉండడం ఖాయమని, నేడు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని వదిలేదిలేదని హెచ్చరించారు.తాను ఎమ్మెల్యేగా ,మంత్రిగా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు మరొక మారు ఆశీర్వదించాలని అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రభాగంలో నిలుపుతానని హామీ ఇచ్చారు.అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులను గజమాల, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఈ. సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డి అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు సాములశివారెడ్డి, ఎండి.నిజాముద్దీన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, మండలఅధ్యక్షులు చక్కెర వీరారెడ్డి,భూక్యామంజీనాయక్, కొణతం వెంకటరెడ్డి ,భూక్యాగోపాల్, నాయకులు ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాలకు ఊపిరిలూదిన గడ్డ సూర్యాపేట జిల్లా

- వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నుండి కమ్యూనిస్టులకు కంచుకోటలు
- కార్పొరేట్ రాజకీయాలను ఎదుర్కొంటూ ముందుకు

నవతెలంగాణ-మఠంపల్లి

'బండెనక బండికట్టి పదహారు బండ్లు కట్టి ఏబండ్ల వస్తవ్ కొడుకో నైజాము సర్కరోడా. .చుట్టుముట్టూ సూర్యాపేట నట్టనడుమ నల్లగొండ నువ్వు వెళ్లేదైద్రబాదు దాని పక్కన గోల్కొండ గోల్కొండ ఖిల్లా కింద నీగోరి గడతం కొడుకో నైజాం సర్కరోడా'...అపి అంటూ భూమి,భుక్తి,విముక్తి కోసం సాగిన నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సూర్యాపేట జిల్లా ప్రథమం. వందలాది గ్రామాల్లో ఎందరో వీరులు పోరాటంలో పాల్గొన్నారు. వేలాది ఎకరాల భూములు పేదలకు పంచారు. ఆ స్ఫూర్తితో నాటి నుండి నేటి వరకు అనేక సామాజిక ఉద్యమాలకు ఊపిరిలూదిన గడ్డ సూర్యపేట జిల్లా. నేటి కార్పొరేట్ రాజకీయాలలోనూ మొక్కవోని ధైర్యంతో కమ్యూనిస్టులు ముందుకు సాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కమ్యూనిస్టుల ఉద్యమ ప్రస్థానంపై నవతెలంగాణ ప్రత్యేక కథనం. వీర తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని అనేక గ్రామాలు ఘనచరిత్ర ఉంది. తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మొదలుకొని హుజుర్‌నగర్ నియోజకవర్గం కష్టపట్టె మండలం మల్లారెడ్డిగూడెం వరకు వందలాది గ్రామాల్లో 372 మంది సాయుధ పోరాటంలో అసువులు బాశారు. అక్టోబర్ 21 1951న పోరాట విరమణ అనంతరం,ఈ ప్రాంతమంతా కమ్యూనిస్టులతో నిండుకుంది.సార్వత్రికవత్రిక ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ పిడిఎఫ్ అభ్యర్థులు కాకలుతీరిన కమ్యూనిస్టు యోధులు విజయం సాధించారు. ఆనాటి నుండి క్రమక్రమంగా మారిన రాజకీయాలు 1964 కమ్యూనిస్టులు చీలిక అంతరం అనేకమంది యోధులు పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో మార్క్సిస్టు పార్టీ వైపు ఉన్నారు.భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం,అరిబండి లక్ష్మీనారాయణ, మేదరమెట్ల సీతారామయ్య, కొంజేటి నారాయణ,తొట్ల మలుసూర్,వర్దెల్లి బుచ్చిరాములు వంటి వారు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. తుంగతుర్తి 1967లో నియోజకవర్గంగా ఏర్పడింది.మొదటి ఎమ్మెల్యేగా భీమిరెడ్డి నరసింహారెడ్డి,1983లో మల్లు స్వరాజ్యం సీపీఐ(ఎం) నుండి గెలుపొందారు. సూర్యాపేట నియోజకవర్గ నుండి 1962,1967లో రెండు దఫాలు తొట్ల మలుసూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో 1952లో పిడిఎఫ్ అభ్యర్థి మగ్దుమ్ మొయినుద్దిన్ గెలిచారు. హైదరాబాద్ ప్రాంతంలో గెలవడంతో ఇక్కడ రాజీనామా చేశారు. వెంటనే వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో జయసూర్య గెలుపొందారు. అనంతరం నియోజకవర్గాన్ని మిర్యాలగూడలో విలీనం చేశారు. అప్పటినుండి 1978,1985లో అర బండి లక్ష్మీనారాయణ,1994, 2004లో జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. జూలకంటి రంగారెడ్డి కాలంలో కృష్ణాపరివాహక ప్రాంతంలో లిఫ్ట్ లనిర్మాణానికి శ్రీకారం చుట్టి నిర్మిస్తున్న లిఫ్ట్‌లకు స్ఫూర్తిదాతగా నిలిచారు. నియోజకవర్గంలో రాష్ట్రాల్లో చాలా పెద్దదైన హుజూర్‌నగర్ ప్రాంతంలో అనేక పాఠశాలలు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కృష్ణానది నుండి హుజూర్‌నగర్ కు మంచినీటి పథకం కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి దారి చూపారు. నేడు జరుగుతున్న అభివృద్ధికి సీపీఐ(ఎం) రోల్ మోడల్ అని చెప్పవచ్చు. కోదాడ నియోజకవర్గంలో వివిధ పార్టీల పొత్తులలో సీపీఐ(ఎం) సహకారంతో ఇతర పార్టీలవారు గెలవడంలో కీలక పాత్ర పోషించారు.నేటికీ మునగాల పరిణాల్లో పార్టీ బలంగా ఉంది. తెలంగాణ ఏర్పాటు అనంతరం ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుంటూ ఈ తొమ్మిదేళ్ల కాలంలో పార్టీ అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ, కార్పొరేట్ ,ధనరాజకీయాలను తట్టుకుంటూ ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలపై పోరాడుతూ ముందుకు సాగుతుంది.



22న ఇందిరాపార్కు వద్ద..

కల్లుగీత కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయండి

- తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 22న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న కల్లుగీత కార్మికసంఘం మహాధర్నాకు గీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య అధ్యక్షతన గీత కార్మికులు పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది గీత కార్మికులు చనిపోయారన్నారు. ప్రమాదంలో కాళ్ళ, చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుందన్నారు. ఎక్కడో ఒక చోట తాటి చెట్టు ఎక్కే ప్రమాదంలో రెండు రోజులకొకరు చనిపోతున్నారన్నారు. ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికి ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నల్లుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్రకమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల అంజనేయులు, అంతటి అశోక్, బత్తుల లక్ష్మయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, మారగోని అశోక్, ఉష్కాగుల వెంకటేశం, పల్సం స్వామి, శంకరయ్య, ఉయ్యాల రాములు, మొగుదాల రాములు, మాదగోని లింగయ్య, వల్లందాసు సతీశ్, రాములు, లక్ష్మయ్య నారాయణ, ఈశ్వరయ్య అంజయ్య పాల్గొన్నారు.



అక్టోబర్1న ఐలూ జాతీయ సెమినార్

నవతెలంగాణ - భువనగిరి

అక్టోబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఐలూ జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం భువనగిరి కోర్టులో సెమినార్ విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెమినార్ లో ప్రముఖ సుప్రీంకోర్టు, హైకోర్టు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, మేధావులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన జయప్రదం చేయాలని వలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్లు కల్లూరి రవీందర్ రెడ్డి, గోదా వెంకటేశ్వర్లు, వారాల నర్సిరెడ్డి, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు సీసా శ్రీనివాస్, బొల్లేపల్లి కుమార్, ఆకుల ఆంజనేయులు, బబ్బూరి హరినాథ్, విద్యాసాగర్ జంగారెడ్డి , రామ్ రెడ్డి , పిడుగు ఐలయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఏరోజు చావుకు భయపడలేదు..
పోరాటం వీడలేదు

- పోరాటం ముగిసిన తుపాకీ వదలలేదు
- చనిపోయిందనుకున్నారు:సత్యవతి ఎలియాస్ రంగక్క

నవతెలంగాణ-మఠంపల్లి

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటం దేశచరిత్రలోనే సువర్ణ అక్షరాలతో రాయదగింది. నిజాంనిరంకుశ పాలన అంతం కోసం విశాలాంధ్రలో ప్రజారాజ్య స్థాపనకోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన వీరుడు కేవీన్, ఆయన భార్య సత్యవతి ఎలియాస్ రంగక్కా సైతం పోరాటంలో పాల్గొన్నారు. దంపతులిద్దరూ ఏరోజు చావుకు భయపడలేదు. పోరాటం వీడలేదు. నేడు కేఎన్ లేకున్నా 90వ దశకంలో ఉన్న సత్యవతిలో పోరాట పటిమ ఇప్పటికే కనిపిస్తుంది. సాయుధ పోరాటవారోత్సవాల సందర్భంగా పోరాట వీరులను యాది చేసుకుంటూ...



కేఎన్,సత్యవతులది సూర్యాపేట జిల్లా పెంచికలదిన్నె గ్రామం చదువుకునే రోజుల్లో చిలుకూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు హాజరైన కేఎన్ ఆ తరువాత పోరుబాట పట్టారు. హుజూర్‌నగర్, ఖమ్మం, మిర్యాలగూడ, సూర్యాపేటలో పదోతరగతి వరకు చదువుకున్నాడు. సూర్యాపేటలో పదవతరగతి చదువుతున్న రోజుల్లో ధర్మబిక్షం, దేవులపల్లి వెంకటేశ్వరరావు, రాఘవేంద్రరావు నాయకత్వంలో ఉద్యమం సాగుతుంది .ఆదశలో ధనిక రైతుల పిల్లలు అందర్నీ ఏకంచేసి స్టూడెంట్ యూనియన్ లో భాగం చేశారు. అప్పటినుండి ప్రత్యక్ష పోరాటంలోకి వెళ్లాడు గ్రామదళాలు ఏర్పాటుచేసి తమగ్రామం చుట్టూ ఉన్న పత్తేపురం, దాచారం జమిందారుని తరిమికొట్టి వారిభూములను పేదలకు పంచారు. దీంతో నిర్బంధం ఎక్కువ కావడంతో దొడ్డ నరసయ్య దళంలోకి వెళ్లి పెదవీడులో రజాకార్ల క్యాంపు పై దాడిచేసి ఇద్దరు రజాకార్లను కాల్చి చంపారు.మిర్యాలగూడ ప్రాంతంలో మోసంగి దొరపై దాడి చేశాడు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో ఉద్యమ విస్తరణ కోసం రాత్రివేళలో 45 కిలోమీటర్ల నడిచే వాళ్లు.1948 మిలిటరీ యాక్షన్ అనంతరం పోరాటంలో పై చర్చ మొదలైంది. ఆసమయంలో దొడ్డ నరసయ్య కార్యదర్శిగా అరిబండి లక్ష్మీనారాయణ, పరంధామ్యాలతో కలిసి ఏరియా కమిటీ ఉండేది. కేఎన్ హుజూర్‌నగర్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. చల్లా సీతారామరెడ్డి హరిబండి ఓంకార్ మంత్రాల ఆది రెడ్డి పంచిన భూములను ఉద్యమాన్ని కాపాడుకోవడానికి పోరాటం సాగించాలని నిర్ణయించుకున్నారు. ఈ తరుణంలో దొడ్డ నారాయణ, పరంధామయ్య, ఆదిరెడ్డి లు ఉద్యమాన్ని వీడారు. కేఎన్ మాత్రం అచ్చంపేట, నాగర్ కర్నూల్, అమ్రాబాద్, కొల్లాపూర్ అడవుల్లోకి వెళ్లారు. మిలటరీ దారులు పెరిగాయి 15 రోజులకు ఒకసారి ఆహారం కూడా దొరకని పరిస్థితుల్లో నూ పోరాడు సాగించారు. ఈదశలో సుందరయ్య, మాకినేని బసవపు అన్నయ్య రష్యా వెళ్లి వచ్చిన అనంతరం పోరాటాన్ని విరమించాలని నిర్ణయించారు. కేఎన్ వ్యతిరేకించిన సుందరయ్య మాటపై ఆయుధాన్ని వీడారు. అనంతర కాలంలో పార్టీ చీలిపోయిన తర్వాత కూడా 1970 నుండి 85 వరకు సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు. పెంచికల్‌దిన్న సర్పంచ్‌గా 12 సంవత్సరాలు పనిచేశారు. చనిపోయే వరకు ఎర్ర జెండా నీడలోనే ఉన్నారు.

"ఒక డైనమిక్ లేడీ పోరాటం విరమించిన ఇంకా తుపాకీ విడలేదు. సుందరయ్య ఆమెను తుపాకీ ప్రభుత్వానికి అప్పజెప్పమని చెప్పండి అని స్వయానా అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకష్ణారావు సుందరయ్య గారితో నిండు శాసనసభలో అన్నమాటలు" ఆవిడే సత్యవతి ఏలియాస్ రంగక్క. చివరకు సుందరయ్య గారి కోరిక మేరకు తుపాకీ ప్రభుత్వానికి అప్పజెప్పి అరెస్టై జైలుకు వెళ్లింది. జైల్లోనూ ఆహారం బాగోలేక పోవడంతో అన్నం కూడా తినకుండా నిరాహారదీక్ష చేసిన వీర వనిత సత్యవతి. ఆమె మాటల్లోనే ఆమె పోరాట విషయాలు

మునగాల మండలంలో రైతు కుటుంబంలో జన్మించి మూడవ తరగతి వరకు చదువుతున్న రోజుల్లో నేఆయుధం పట్టి తెలంగాణవిముక్తి కోసం నల్లమల అడవులకు వెళ్లిన తొలి మహిళ నంటుంది.దళ కమాండర్ గా లాగు,చొక్కా తొడుక్కొని భుజాన తుపాకి పెట్టుకొని తిరిగే దాన్ని అంటారు. అమ్రాబాద్ అడవిలో చెంచులు తమపై చూపిన అభిమానం,తృటిలో తప్పిన చావు, ఇవన్నీ తలుచుకుంటే తొమ్మిది పదుల వయసులోనూ మళ్లీ పోరాటం చేయాలని మనసు ఉరకలేస్తుందని అంటుంది. ఆ రోజుల్లో చెంచులు మాటల్లో చెప్పలేనంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, వాళ్లహక్కులను కాలరాస్తున్న ఫారెస్టు చౌకీదారులను తరిమికొట్టాం, వారికి అండగా నిలిచాం అందుకే వారు తమపై ఎంతో అభిమానం చూసేవాళ్లు. ఒకసారి తనకు బాగా జ్వరంవచ్చి దళంనుండి విడిపోయి అచేతన స్థితిలో బండ రాయిపై కూర్చుని చేతకాని స్థితిలో నాలుగు రోజులు ఉండిపోవాల్సి వచ్చిందని, దీనిని పోలీసులు కనిపెట్టారని దాంతో తప్పించుకొని పాక్కుంటూ మూడు మైళ్ల దూరం వెళ్లానని దగ్గరలోఉన్న చెంచులు చేరదీశారు. దీంతో నాలుగు రోజులు దళం లోకి వెళ్ళకపోయేసరికి కాల్పుల్లో రంగక్క చనిపోయిందన్న వార్త సంచలనం సృష్టించిందని,దానిని సుందరయ్య కూడా ధ్రువీకరించారని ఒక కరపత్రం విడుదల చేశారని తెలిపారు.ఇలాంటి అనేక సంఘటనలు చావుకు దగ్గరగా వెళ్లి వచ్చిన ఎన్నో ఉన్నాయంటారు. మేజర్ జైపాల్ సింగ్ శిక్షణలో తుపాకి పేల్చడంలో రాటు తేలానని,1950లో అమ్రాబాద్ కొండల మీద తన సహచరుడు నారాయణతో పెళ్లి జరిగిందని చల్లా సీతారామరెడ్డి, లావు బాలగంగాధర్ రావు,ఆదిరెడ్డి వంటి నాయకులు దగ్గర ఉండి పెళ్లి జరిపించారని తెలిపారు. పోరాట విరమణ సమయంలో తాను గర్భవతిగా ఉండటంతో సుందరయ్య స్వయంగా పోలీసుల కంటపడకుండా ప్రసూతికి ఒంగోలు పంపించారని తెలిపారు. తర్వాత సీపీఐ(ఎం) పార్టీలో భర్త అడుగుజాడల్లో నడుస్తూ మహిళా సంఘంలో పనిచేశానని తెలిపారు. ఇప్పటికి పార్టీ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొంటూ నేటి మహిళకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

నేటి తరానికి ఆదర్శనీయుడు ఉప్పలమల్సూర్



- నాలుగుసార్లు శాసనసభ్యునిగా..
- ఆస్తుల కంటే ప్రజాభిమానాన్ని పొందిన కమ్యూనిస్టునేత
- చివరంకలోనూ చెప్పులు కుట్టుకుంటూనే జీవనభృతి

నవతెలంగాణ-సూర్యాపేట

ఒక్కసారి ప్రజాప్రతినిధిగా గెలిస్తే రూ.లక్షల్లో, రూ.కోట్లల్లో సంపాదిస్తున్న వైనం నేడు రాజకీయాల్లో నెలకొంది.మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచిన వారు కూడా అదేదో మంత్రి పదవి దక్కినట్టుగా బిల్డప్పులు ఇస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారు.ఇకపోతే అదే ఎమ్మెల్యేగా గెలిస్తే మాత్రం తరతరాలకు సరిపోను సంపాదనను వెనకేస్తున్న పరిస్థితి నేడు నెలకొంది. కానీ వీటన్నింటికీ భిన్నంగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఉప్పల మల్సూర్ ఎలాంటి ఆస్తిపాస్తులు కూడగట్టుకోకున్నా కుటుంబానికి కూడా దారి చూపకుండా కేవలం ప్రజాసేవకే ఆయన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత కమ్యూనిస్టు నేత ఆదర్శనీయుడు.జిల్లా కేంద్రం సూర్యాపేటకు 24 కిలోమీటర్ల దూరంలో గల మోతె మండలం సిరికొండ గ్రామంలో మల్లయ్య, లచ్చమ్మ దంపతులకు సెప్టెంబర్- 8 -1928 సంవత్సరంలో ఉప్పల మల్సూర్ పేద మాదిగ కుటుంబంలో పుట్టారు.నాలుగో తరగతి వరకు చదివి చిన్నతనం నుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడయ్యారు. ఈ క్రమంలో తాత, తండ్రుల మాదిరిగానే కుల వృత్తి అయిన చెప్పులు కుట్టుకుంటూ ఇంటికి తోడుగా ఉన్నారు. బాల్యం నుండే ఆయన మనస్సు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వైపు మళ్లింది.ఈ క్రమంలో వయసుతో పాటు అనుభవం అవగాహన పెంచుకుంటూ యుక్త వయస్సు వచ్చేసరికి సీపీఐ(ఎం) నాయకులు 'ఖబర్దార్ వెంకన్న' సారధ్యంలో పనిచేస్తూ పోరాట కాలంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి, బొమ్మగానిధర్మభిక్షం, మద్దికాయల ఓంకార్, దొడ్డనర్సయ్య, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, దాతుల రాజారెడ్డి ఇలాంటి నాయకులు పరిచయం కావడంతో పాటు వారి సహచర్యంతో కమ్యూనిస్టుగా రాటుదేలారు.సాయుధపోరాటంలో అత్యంత ధైర్యసాహసాలతో ప్రజల తరపున నైజాంపాలనపై తర్వాత కరుడుగట్టిన నెహ్రూ సేనలపై 1946 నుండి 1951 వరకు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఈ పోరాట క్రమంలోనే 1948లో సూర్యాపేట సమీపంలోని చివ్వెంల మండలం చందుపట్ల గ్రామంలో పోలీసులకు చిక్కి చిత్రహింసలకు గురయ్యారు. తెలంగాణలో తమకు చిక్కిన మల్సూర్‌ను నాటి పాలకులు ఈ ప్రాంతానికి దూరంగా రాజామండ్రి సబ్‌జైలుకు తరలించారు.అక్కడే ఆయన విద్యపై పట్టు సాధించారు.నిత్య అధ్యయనం చర్చలతో సైద్ధాంతికంగా రాటుదేలారు.పోరాట విరమణ తర్వాత 1951లో తోటి కామ్రేడ్‌లతో కలిసి జైలు నుండి ఆయన విడుదలయ్యారు.అనంతరం1952 ఎన్నికల నాటికి సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజాభిప్రాయం సేకరణ చూరగొన్న నాయకుడయ్యారు.ఆ ఎన్నికల నాటికి కమ్యూనిస్టు పార్టీ పై నిషేధం ఉండడంతో పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరున పోటీ చేయాలని నిర్ణయించిన పార్టీ మల్సూర్‌కు సూర్యాపేట ఎమ్మెల్యేగా పోటీలో నిలిపింది. నామినేషన్ వేయడానికి కూడా డబ్బులు లేక పోవడంతో ప్రజలే ఎన్నికల ఖర్చులు సమకూర్చి ఘన విజయానికి బాటలు వేశారు. ఈ క్రమంలోనే 1952 నుండి 1972 వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1952-57 లో పీడీఎఫ్ తరపున 1962 సీపీఐ పక్షాన 1967 లో సిపిఐఎం తరపున శాసనసభ్యుడిగా గెలుపొందారు. 1990 లో సిరికొండ సర్పంచ్ గా పని చేశారు. 1957 ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున గెలిచారు. 1964 లో కమ్యూనిస్టు పార్టీలో చీలిక రావడంతో ఆయన మార్క్సిస్టు పార్టీలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. అనంతరం 1972లో సీపీఐ(ఎం) తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి మరింత మెజార్టీతో గెలిచారు. మొత్తంగా 20 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం కుటుంబ ఆర్థిక ఎదుగుదల కోసం ఆలోచించలేదు. కేవలం అభాగ్యుల పక్షాన వ్యవస్థలో మార్పు కోసం విరామ మెరుగక కృషిచేసిన మహోన్నత వ్యక్తి. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా



సైకిల్ పై ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేవారు.కాగా కాలక్రమంలో ప్రజాసేవలో తన వయస్సు, శ్రమ,శక్తిని కోల్పోయారు. ఆర్థికంగా చితికిపోయిన దశలో 1990 లో సిరికొండ గ్రామంలో సర్పంచ్‌గా పనిచేశారు. ఈ క్రమంలో ప్రజల సమస్యల లో మమైకమైనాడు. చెప్పులు కుట్టుకుంటూ చివరిదశలో పూరి గుడిసెలోనే జనవరి- 13-2000 సంవత్సరంలో తుది శ్వాస విడిచారు. ఆయన భార్య లచ్చమ్మ కూడా ఆర్థికంగా చితికిపోయి దీన స్థితిలో అనారోగ్యంతో మృతి చెందింది. వీరి కుమారులు నారాయణ,నర్సయ్య, అజయ్, కుమార్తె కొమరమ్మలు ఉన్నారు. వీరిలో నారాయణ ఉద్యోగ విరమణ తర్వాత సిరికొండలోనే ఉంటున్నారు. అదేవిధంగా రెండవ కుమారుడు నర్సయ్య కూలి పనులకు వెళుతున్నారు. మూడో కుమారుడు అజయ్ (45) అనారోగ్యంతో మృతిచెందారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా సర్పంచ్‌గా ఒకసారి పనిచేసిన మల్సూర్ పోయేటప్పుడు ఆస్తిపాస్తులను కాకుండా ప్రజల ప్రేమను తన వెంట తీసుకెళ్లారు.నేటి రాజకీయ తరానికి ఆదర్శనీయులు. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప్పల మల్సూర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చుతామని చెప్పింది.అదేవిధంగా జిల్లాకేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ అవి ఏవి అమలుకు నోచుకోలేదు.ఇప్పటికీ పలువురు ఉప్పల మల్సూర్ పేరును రాజకీయంగా వాడుకొని లబ్దిపొందుతున్నారు. మరికొందరు విగ్రహాన్ని పెడతామంటూ రాజకీయం చేస్తూ ఆర్థికంగా ఆర్జిస్తున్నారు.ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ నేటికి కూడా ప్రభుత్వపరంగా ఉప్పల మల్సూర్ కుటుంబానికి చేయూతనివ్వకపోవడం నేటి రాజకీయ నిర్లక్ష్యానికి నిదర్శనం.ఏది ఏమైనప్పటికీ మల్సూర్ జీవితం నేటి తరానికి, రాజకీయనాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆయన జీవితం ఆదర్శం.ఆయన పేరు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయిందని చెప్పకతప్పదు.

తెలంగాణపోరాటానికి ఉత్ప్రేరకగీతం యాదగిరి 'బండెనక బండిగట్టి'

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాటంలో బండియాదగిరి అనే గెరిల్లా యోధుడిది విభిన్నమైన పోరాటపాఠం రాత్రిబడిలో రాత నేర్చుకుని తమలాంటి బానిస బతుకుల రాతను మార్చాలనుకున్నాడు.తన తుదిశ్వాస తర్వాత కూడా శత్రువుగుండెల్లో ప్రతిధ్వనించే పోరాటగీతాన్ని రచించిన కవి బండి యాదగిరి. 'బండెనుక బండిగట్టి పదహారు బండ్లుగట్టి / ఏ బండ్లపోతవ్ కొడుకో / నైజాం సర్కరోడ / నాజీల మించినోడ' అనే పాట యాదగిరి కలంలోంచి గళంలోకి దూకి తెలంగాణ సాయుధ పోరాట క్షేత్రమంతా మారుమోగింది.సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం,నూతన్‌కల్ మండలం ఎల్కపల్లి గ్రామంలో 1920లో యాదగిరి జన్మించారు.ఎర్రబాడు భూస్వామి జన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఇంట్లో వ్యవసాయ కూలీగా పని చేస్తున్నప్పుడే దొరల దాష్టీకమంతా అనుభవమైంది.లక్షా యాభైవేల ఎకరాల భూమిని ఆధీనంలో ఉంచుకున్న ప్రతాపరెడ్డి వందలాది గ్రామీణ ప్రజలను అనేక విధాలుగా పీడించేవాడు. దీనికితోడు నిజాం కిరాయి మూకలు మిల్ట్రీ వారితో కలిసి ప్రజలను చిత్రహింసలకు గురిచేస్తూ చంపేసేవారు.జమీందారులు, జాగీర్దారులు, నిజాం పాలకులు కుమ్మక్కై తెలంగాణ గ్రామాలను నాశనం చేస్తున్న భయానక రోజులవి.అటువంటి అరాచక పాలనను అంతమొందించడానికి అలుపెరుగని పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి.నిజాం నియంతృత్వ రాజరికాన్ని కూల దోయడం కోసం విప్లవ దళానికి కీలక నాయకుడై వీరోచిత పోరాటం చేశాడు. ఈ యాదగిరి కూడా బి.ఎన్. దళంలో సభ్యుడిగా చేరి కందగట్ల, కోటపాడు పోరాటాలలో పాల్గొన్న సాహసి.బీఎన్. తిరుగుబాటుల్లో, ఎదురుదాడుల్లో వెనుకంజ వేయకుండా ముందు వరుసలో నిలబడి తుపాకీ పట్టుకున్న ఉద్యమకారుడు యాదగిరి.1947లో రాసిన ఈ గీతం అనేక దాడులకు దళాలు సమాయత్తమవుతున్నపుడు మార్చ్‌ఫాస్ట్ సాంగ్‌గా ఈ పాట గెరిల్లా వీరులకు ఉత్తేజాన్ని అందించేది.ఆ పాటలో కవి దాచిన తెలంగాణ దుఃఖాన్ని, ఆవేదనను, ఆవేశాన్ని, ధిక్కారాన్ని నిర్భయత్వాన్ని, నిశ్చితాభిప్రాయాలను స్మరించుకోక తప్పదు. నిజాం పాలనలో భయంకరమైన దౌర్జన్యాలతో నెత్తురు కన్నీళ్లతో తడిసి ముద్దైన తెలంగాణ ప్రాంత చరిత్రంతా ఈ పాటలో నిక్షిప్తమైంది. ప్రజల గుండెల్లోని వ్యధలకు వ్యవహారంభాషా రూపంలో, పదునైన భావప్రకటనతో ఈ పోరాట పాట కదంతొక్కింది.

'బండెనుక బండిగట్టి పదహారు బండ్లు గట్టి' అనే పల్లవిలోనే దొరల ఆధిపత్యం, అహంకారం కళ్ళముందు ఆవిష్కృతమైంది.ఆధునికకాలంలో మంత్రులు, ముఖ్యమంత్రుల, కాన్వాయ్ ఎలా మెరుపువేగంతో దూసుకుపోతూ ప్రజల సహనానికి అగ్నిపరీక్ష పెడుతుందో అలాంటివే పదహారు బండ్ల వరుస కూడా. 'ప్రాణభీతితో ఏ బండ్లో దాక్కున్నాడో దొరా నా కొడకా' అనే వెక్కిరింపు అందరికీ అందుతుంది.విచ్చలవిడిగా కిరాతకంగా ప్రవర్తించిన నాజీల్లాంటి నియంతల క్రూరదుష్ట పాలనను మించిన నైజాం సర్కారోడి పై తీవ్ర ఆగ్రహం పల్లవిలోనే ప్రతిధ్వనించింది. ఇక చరణాల్లో అనేక చారిత్రక సత్యాలు సూటిగా వ్యక్తమయ్యాయి.

"పండిన పంటనంతా / తిండికై ఉంచకుండా / తీసుకెళ్లినావు" అనే చరణంలో ప్రజల ఆకలి అగ్నుల సెగలు తగులుతాయి. "దున్నాను భూమిలేక / ఉండాను ఇల్లు లేకా / పరదేశమెల్తిమి కొడుకో' లో తను నమ్ముకున్న నేల తనది కానిదైంది. ఇల్లు శిథిలమైంది. జీవితం వలస దారుల్లోకి వెళ్ళింది. బతుకు పరాయీకరణమైంది. నాటి తెలంగాణ ప్రజల ధైర్యం కొలమానాలకు అందనిది. "పోలీసు మిల్ట్రీ జూసి / మేము లొంగివస్తమాని / నువ్వుఆశపడ్తివి కొడుకో' నిజాం ఆశలు కోల్పవడమే కాకుండా కోటలు కూలిపోయే దశకు దగ్గరైంది. "లాఠీల దెబ్బలుగాని / తుపాకి కాల్పులుగాని / మిషిను గన్నులుగాని తుపాకి బాంబులు గాని/ నీవెన్నితెచ్చినగాని / మేము లొంగిపోము కొడుకో' అన్నట్టుగానే తెలంగాణ ఉద్యమకారులు వజ్ర సంకల్పులై ఉక్కు మనుషుల్లాగా పోరాడారు.లాఠీల దెబ్బలు, బుల్లెట్లగాయాలు మరింత పోరాటస్ఫూర్తిని రగిలించాయి.

'కంచారు గాడ్దులను/ లంచగొండి పోలీసోళ్ళు/ నువ్వు పెంచినావు కొడుకో' అనే



చరణంలో పాలకవ్యవస్థలు భ్రష్టుపట్టిన తీరును తెలుపుతుంది. లంచగొండితనం పోలీసులకు వారసత్వంగా నిజాంరాజుల నుండి అందినట్లు అర్థమవుతుంది.ఆ వారసత్వం నేడు ఇంకా బలంగా వేళ్ళూనుకుని పోవడం ఎంత విషాదం. 'పోలీసు మిల్ట్రీ రెండు/ బలవంతులనుకొని/ పల్లెలు దోస్తివి కొడుకో/ జాగీర్దారులంతా జామీందారులంతా/ నీ అండ చేరి కొడుకో' అనే పంక్తులు నేటికి సజీవమే. జాగీర్దారులు, జమీందారుల స్థానంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ప్రవేశించి అధికార అండ దండలతో పల్లెలను మాయం చేస్తున్నారు. 'స్త్రీ పురుషులంతా కలిసి / పిల్లలమంత కలిసి / వడిసెల్లొ రాళ్ళు నింపి / వడివడిగా కొట్టితేను / కారాపు నీళ్ళు తెచ్చి / కండ్లళ్ళ జల్లితేను / నీ మిల్ట్రీ పారిపోయే ' తెలంగాణ పోరాటంలో పరిసరాల్లోని పనిముట్లే ఆయుధాలై దాడులు చేశాయి.పక్షులనుండి పంటలను కాపాడే వడిసెల రాయి సైనికుడి తూటాగా మారింది. కారపు అన్నంతో కడుపు నింపుకునే ప్రజానీకానికి ఆ కారపుపొడే మరోసారి శత్రువు నుంచి ప్రాణాన్ని కాపాడింది. కారపు నీళ్ళు ఉప్పెనలా ముంచెత్తాయి. "చినపంది మల్లిగాడు/ పెద్ద పంది సూరిగాడు / ఆల్లిద్దర్ని తింటముకొడుకో / నా కొడకా ప్రతాపరెడ్డి" ఈ చరణాల్లో ఆనాటి ప్రజల కసి ప్రదర్శితమైంది. దుర్మార్గుడైన భూస్వామి ప్రతాప రెడ్డిని కాపాడే అంగరక్షకులను ఉద్దేశించి



చెప్పాడు కవి. భూస్వామి అండతో దోపిడీ సొమ్మంతిని పందుల్లా తెగబలిసిన మల్లిగాడు, సూరి గాడు అనే వ్యక్తుల్ని నమిలి మింగేయాలన్నంతా కోపాన్ని బలంగా వ్యక్తపరిచారు యాదగిరి. తన పాటలో 'గోల్కొండ ఖిల్లా కింద నీగోరి కడ్తం కొడుకో /నా కొడక ప్రతాపరెడ్డి' అని రాసారు. కవి మరణానంతరం తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారులు పాటలోని తీవ్రతను మరింత విస్తృతపరుస్తూ ప్రతాపరెడ్డి పేరుకు మారుగా 'నైజాం సర్కరోడా' అని మార్చుకుని పాడుకున్నారు.

"చుట్టు పట్టు సూర్యాపేట/ నట్టనడుమ నల్లగొండ / ఆవాల హైదరాబాదు/ తర్వాత గోల్కొండ / గోల్కొండ ఖిల్లా కింద / నీ ఘోరి కడతాం కొడుకో నైజాంసర్కరోడా/ ఓ నైజాము సర్కరోడ " పాటలోని చివరి చరణాలు ఇవి. తెలంగాణ పోరాటం ఉధృతంగా జరుగుతున్న సూర్యాపేటను నల్లగొండను తలుచుకుంటూ తమ యుద్ధపరిధిని ఎంతవరకు విస్తృత పరచుకోవాలనేది నిర్దేశించుకున్నారు.తమ అంతిమలక్ష్యం.ఆఖరి గమ్యం గోల్కొండ కోటను లొంగదీసుకోవడం.గోల్కొండ కోట మీద ఎర్రజెండా ఎగరవేయడం. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించడం.ఇవన్నీ నెరవేరాలంటే విప్లవ ఆశయాలు ఫలించాలంటే కోటలోని నిజాం రాజు, ఊర్లోని దొర అంతుచూడాలి. వారు అంతమవ్వాలి. వాళ్ళను ఆ గోల్కొండకోట కిందే సమాధి చేయాలి. అదే బండి యాదగిరి విప్లవ స్వప్నం. ఆ స్వప్న సాధన దిశగా తన గన్నుని పెన్నుగా మలిచి రాసిన గీతం ఇది. ఈ పాట విశాలాంధ్రపత్రికలో 1948 లో ప్రచురితమైంది. ఆ తర్వాత బి.నరసింగరావు 'మాభూమి' చిత్రంలో గద్దర్ గళం నుంచి వెలువడి అమిత ప్రజాదరణ పొందింది. కొత్తతరంలోకి ఉద్యమావేశాన్ని ప్రవహింపజేసింది. యాదగిరి 1947లో సాయుధ పోలీసులు మిల్ట్రీతో పోరాడుతూ క్షతగాత్రుడైన వారికి బందీగా చిక్కారు.అనేక చిత్రహింసలకు గురైనా తమ విప్లవ రహస్యాలు వెల్లడించని నిజమైనా కామ్రేడ్ యాదగిరి. తుదిశ్వాస విడుస్తూ కూడా "నిజాం రాజ్యం నశించాలి కమ్యూనిజం జిందాబాద్ ఎర్రజెండా జిందాబాద్' అనే నినాదాలతో నిప్పులు గ్రక్కుతూ తెలంగాణ ప్రజలకు విప్లవస్ఫూర్తిని ఉద్యమచైతన్యాన్ని అందించారు.తన మరణానంతరం తన పాట విప్లవోద్యమాలకు ఉత్ప్రేరక గీతంగా ఊరేగింది.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా యాతాకుల వెంకన్న

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

సీఐటీయూ ఆత్మకూరు మండల కమిటీ సమావేశం గురువారం మండలవీరన్న అధ్యక్షతన నెమ్మికల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు తెలిపారు.మండలకన్వీనర్‌గా యాతాకుల వెంకన్న, కమిటీ సభ్యులుగా మండల వీరన్న,ఎరుకల భిక్షం,మారపాక ముత్తయ్య,ఎం.విజయారెడ్డి, పిడుగు శ్రీను,నవిలే వెంకన్న,విజయ, బండారునాగయ్య,జైలెసింగ్,జలగం భిక్షం,కోడూరు మల్లయ్య ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ మాట్లాడుతూ మండలంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమపథకాలు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు, గృహలక్ష్మీ,డబల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరైన పద్ధతి కాదని, అధికార పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం మండలపరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తం బీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయకార్మికసంఘం మండల కమిటీ సభ్యులు బండారు నాగయ్య, తండచంద్రయ్య, భిక్షం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత,చైనా మిత్రమండలి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని భారత చైనా మిత్రమండలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఊర రామ్మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మిత్రమండలి సభ్యులు పుట్టా వెంకన్న నివాసంలో జాతీయ మహాసభ కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.అక్టోబర్ 14 ,15వ తేదీలలో హైదరాబాదులోని ఈ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి వందలాది మంది ప్రతినిధులు మేధావులు తమ సందేశాలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోలి కృష్ణ, ప్రొఫెసర్ పున్నయ్య, పందిరి నాగిరెడ్డి, పుట్ట భగవాన్, సుంకర రమేష్‌బాబు, కొనకంచి వీరభద్రయ్య, తండు మల్లురు పాలకూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వాడండి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ కూడా మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ ఆఫీసులో తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం ముద్రించిన స్టిక్కర్స్‌ను ఆమె విడుదల చేసి మాట్లాడారు.పర్యావరణంలో అనేక రకాల మార్పు రావడం వలన వాతావరణంలో రకరకాల మార్పులు వచ్చాయన్నారు.ప్రధానంగా ప్లాస్టిక్ వాడడం వలన మానవాళి అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులు వాడడం వలన ఎటువంటి పొల్యూషన్ ఉండదన్నారు.శబ్ద కాలుష్యాలు, బాంబులు, డీజే సౌండ్ తోటి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందని తెలిపారు.శాంతియుతంగా వినాయకి వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీయూఎఫ్ జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

పెన్‌పహాడ్ :గ్రామాలలో ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించే వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మంటపాల నిర్వహణ కమిటీదారులు మంటపాల, విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలని ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.పోలీసు డిపార్ట్‌మెంట్ వారి అనుమతి పొందడానికి ఆన్లైన్ లో ఈ కింది లింక్ ద్వారా అప్లై చేసుకోవాలని http:// policeportal. tspolice. gov.in/index.htm తెలిపారు. ఉత్సవకమిటీలు మంటపాల అనుమతి కోసం ఉత్సవకమిటీ, మంటపాల యొక్క అన్ని వివరాలతో పోలీసు వెబ్ సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరకాస్తు చేసుకోవాలన్నారు.ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు విద్యుత్ శాఖ అనుమతి, హౌస్ ఓనర్ పర్మిషన్, స్పీకర్స్ కోసం అనుమతి అప్లికేషన్, పోలీసుస్టేషన్‌లో సమర్పించాలని, డీజేలకు అనుమతి లేదని తెలిపారు.

మట్టి గణేశుల పంపిణీ

పెన్‌పహాడ్:మండలకేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు తూముల సాయి ప్రసాద్, మోహిత్ లు మరణించిన తమ తండ్రి తూముల జగదీశ్వరరావు జ్ఞాపకార్థం మండలంలోని 30 గ్రామస్తులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరహరి, చినపంగ నాగరాజు, చామకూరి వెంకటేష్, రాపర్తి వెంకన్న, ఒగ్గు వినోద్, రాజు, రమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ కోసం..

హరితహారం మొక్కలను నరికివేస్తున్న అధికారులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

చిన్నప్పుడు పాఠశాలల్లో అశోకుడు చెట్లని నాటించేను అని చదువుకున్న మనం ఇప్పుడు కేసీఆర్ హరితహారం కార్యక్రమం ద్వారా చెట్లు పెంచుతుంటే చూస్తున్నాం. మన భారతీయ సంస్కృతిలో ప్రకృతికి చాలా ప్రాధాన్యత ఉంటుంది. పాములను నాగ దేవతగా, నీటిని గంగాదేవిగా, వృక్షాన్ని వన దేవతగా భావించి పెంచుతాం. అలా పెంచిన చెట్లు మనకి ఏదో విధంగా సహాయ పడుతూనే ఉంటాయి. ఈ చెట్లను పెంచడం కొరకు ఎంతో శ్రమించి సీఎం కేసీఆర్ రాబోయే తరాలకు విలువైన బహుమానం అందించాలని హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి కాగా వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసి ప్రతి హరిత లక్ష్యాన్ని సాధిస్తుండడంతో పాటు ప్రజాప్రతినిధుల సహకారంతో మొక్కలు చాలా ప్రదేశాల్లో అనేక ప్రదేశాల్లో ఏపుగా పెరిగాయి. కానీ కొందరి నిర్లక్ష్య దోరణితో ఆ లక్ష్యాన్ని నీరు గారుస్తున్నారు.ఇదే సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మాచారం గ్రామ శివారు నుండి దూపహాడ్ ప్రధాన రోడ్డులో గల ఎస్సారెస్పీ కాల్వ వరకు ఇటీవల నూతన కరెంటు లైన్ కోసం స్తంభాలు పాతారు.అయితే నాటిన స్తంభాలు ఆర్అండ్‌బీ రోడ్డుకు కేవలం రెండూ లేదా మూడు ఫీట్ల దూరంలోనే ఏర్పాటు చేశారు.అంతేకాక శుక్రవారం కరెంట్ వైర్లు లాగేందుకు అడ్డుగా ఉన్నాయని హరితహారం మొక్కలను పూర్తి స్థాయిలో ధ్వంసం చేశారు.ఎన్నో ఏండ్ల నుండి ఉపాధిహామీ చట్టం ద్వారా పెంచిన మొక్కలు మంచిగా ఎదిగిన సమయంలో ఈ విధంగా ధ్వంసం చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా, మండల అధికారులకు సమాచారం లేకుండానే ఇంతా జరుగుతుంది.అయితే కొన్ని కొన్ని అత్యవసర పరిస్థితుల్లో ఎవరి నుండి అనుమతి లేకున్నా మొక్కలను తొలగించేందుకు అధికారముంటుంది.కానీ ఒక ప్రయివేట్ వ్యక్తికి సంబంధించిన సీడ్ మిల్లుకు కనెక్షన్ ఇచ్చేందుకు విద్యుత్ అధికారులు ఇంత ఆత్రుత ఎందుకు చూపిస్తున్నారనేది తెలియడం లేదు.

అడ్డొస్తే నరికేస్తాం-టీఎస్ఎస్పీ డీసీఎల్ ఏఈ

సంబంధిత అధికారులు, సిబ్బంది నూతన విద్యుత్ లైన్ కోసం స్తంభాలను పాతిస్తున్నారు.అందుకు అడ్డమొచ్చే చెట్లను నరికివేస్తాం.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పీఎస్ హెచ్ఎం యతిపతిరావు అన్నారు.పట్టణంలోని జిల్లా పరిషత్ ఎన్ఎస్‌పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు రాధా దుర్గ అధ్యక్షతన శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు దిశాదశ నిర్దేశం చేసి వారు జీవితంలో గొప్పగా ఎదగడానికి పునాది బాటలు వేసేది ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. అనంతరం పాఠశాలఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్,బేబీరాణి, అన్నపూర్ణ, కర్ణవెంకటేశ్వర్లు, సీహెచ్. జయమ్మ,పతంజలిశాస్త్రి,బి.సైదానాయక్, షమీమ్, బూర వెంకటేశ్వర్లు, సీహెచ్.లక్ష్మీ, భవాని, సరిత, సీఆర్పీ సైదులు, చారి, నాగరత పాల్గొన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల17 న హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే వంటి నాయకులతో పాటు అనేక మంది జాతీయ నాయకులు ఈ సభలో పాల్గొంటారన్నారు.సూర్యాపేట నియోజకవర్గం నుండి ఇరవై వేల మంది సభకు రావాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్, ఎస్సీ ,ఎస్టీ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్లను ఈసభలో ప్రకటిస్తుందన్నారు.ఈ సమావేశంలో నాయకులు పెద్దిరెడ్డిరాజా, గోదాల రంగారెడ్డి, శెనగాని రాంబాబు, వడ్డె ఎల్లయ్య, ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నామా ప్రవీణ్, వల్లాస్ దేవేందర్, పిల్లలరమేష్‌నాయుడు,ఫరూక్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇండ్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణగౌడ్, అక్రిడేషన్ కమిటీ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు కోరారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన యూనియన్ ముఖ్య నేతల సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు కేసీఆర్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో త్వరలో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని సూర్యాపేట, హుజూర్‌నగర్ ,కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గం యూనియన్‌ను బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్‌రావు, కార్యదర్శి విజయ్‌కుమార్, రవికుమార్, వీరయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐదవరోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-పెన్ పహాడ్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. అందులో భాగంగా అంగన్వాడీ టీచర్లు మోకాళ్లపై నిలుచుని తమ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడీటీచర్స్,హెల్పర్స్ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మఅంగన్‌వాడీటీచర్లు లలిత, వసంత, లక్ష్మీ, జానిభేగం, జయమ్మ, విజయ, మంజుల ,వెంకటమ్మ, దేవరాణి, లీలమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు విద్యా జ్యోతి పథకంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకంలో భాగంగా కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్‌లో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించనున్నట్టు కెనరా బ్యాంక్ మేనేజర్ భూక్యా రవి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చదువుతున్న ఐదుగురు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆరు .ఏడు తరగతులకు 2500 చొప్పున 8, 9, 10 తరగతులకు రూ.5 వేల చొప్పున ఉపకార వేతనాలను డీడీల రూపంలో అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి విజ్ఞానాన్ని పొంది ఉన్నతమైన భావాలను కలిగి సమాజానికి మీరు తప్పనిసరిగా సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఉమర్. ఉపాధ్యాయులు ఆర్ విజయ, పి మంజుల ,ఫజల్ ,భానుప్రియ, మంగు, రాజు ,లింగయ్య, గౌస్, కిరణ్, మమత ,తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

తుంగతుర్తి: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని అన్నారం, తుంగతుర్తి గ్రామాలకు చెందిన గుండగాని వీరయ్య, ముత్యమ్మలకు చెక్కులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల రైతు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మెన్ రమేష్‌గౌడ్, దేవాలయ కమిటీ చైర్మెన్ ముత్యాల వెంకన్న, ఎల్లబోయిన భిక్షం, చెరుకు రమేష్, జలంధర్ పాల్గొన్నారు.

సాయుధ రైతన్న పోరాట వారోత్సవాలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 11 నుండి 17 వరకు జరప తలపెట్టిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కోరారు.శుక్రవారం మండలంలోని పెంచికల్‌దిన్న సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి ఓంకార్ భవన్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రపంచంలోనే అతిపెద్ద పోరాటం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని, ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆనాడు రజాకార్ల చేతిలో భూస్వామ్య గుండాల చేతిలో బలైన సాయుధ పోరాట యోధులను స్మరించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో మర్రి నాగేశ్వరరావు,మామిడి నాగసైదులు, అల్వాల శ్రీధర్, కట్ట మధుబాబు, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, బొప్పనిరాణి, బుడిగ ధనుంజయ్, పర్వసబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గరిడేపల్లి : మండలపరిధిలోని కీతవారిగూడెంలోని తంగేళ్లపల్లి వెంకటాచారి ఇటీవల రోడ్డు ప్రమాంలో కుడి చేయి కోల్పోవడంతో విషయం తెలుసుకున్న మట్టపల్లి విశ్వబ్రాహ్మణ సత్రం అధ్యక్షులు ఉద్దోజు సూర్యనారాయణచారి, ఆచార్య ఫౌండేషన్ అధ్యక్షులు,ఎన్నారై తంగేళ్లపల్లి విద్యాసాగర్ రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు.

మండల స్థాయి అండర్-17 క్రీడోత్సవాలు ప్రారంభం

చివ్వెంల :మండలంలోని బండమీదిచందుపట్ల గ్రామంలో శుక్రవారం మండల పాఠశాల స్థాయి అండర్ 17 క్రీడోత్సవాలను ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్ నాయక్ ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, సర్పంచ్ బోయిల కృష్ణ,ఎంపీటీసీ కోడిబండయ్య, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబునాయక్,బీఆర్ఎస్ యువజనవిభాగం మండలఉపాధ్యక్షుడుభూక్యానాగునాయక్ పాల్గొన్నారు.

కూలీలు జీవితబీమా కార్డును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ :నియోజకవర్గంలో అన్ని రంగాలలో పనిచేసే కూలీలకు ఉచితంగా అందించే జీవిత బీమా గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి దుశ్శర్ల సత్యనారాయణ బి ఆర్ యస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎంకేపల్లిలో కార్మిక సంక్షేమ పథకాలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అందించే పథకాలపై పెంచిన అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే గాదరికిషోర్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందించే కూలీల ఉపాధి కూలీల జీవితబీమా కార్డులను అర్హులు పొందాలన్నారు.అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా పాల్వాయి బుచ్చయ్య,ఉపాధ్యక్షులుగా పాల్వాయి విజయ్,ప్రధాన కార్యదర్శిగా గోపిని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంగిసోమనరసమ్మ మండల భవన నిర్మాణ అధ్యక్షుడు మర్రి బాలయ్య, బిఆర్ఎస్ కే వి నాయకులు కూరపాటి సోమేష్ ఎడ్ల శ్రీను చిత్తలూరి రాజీవ్ గుడిపాటి సైదులు, చింతకుంట్ల వెంకన్న పోలేపాక రాజేష్, చరణ్, వెంకన్న,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరులో ఎరుపెక్కిన ఆలేరు గడ్డ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు, గుండ్లగూడెం, కొలనుపాక ,కాచారం ధర్మారెడ్డి గూడెం, ఆలేరు సమితిలోని జనగామ నిజాం ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ అమరవీరులకు కేంద్రం ఆలేరు రైల్వే గేటులో నైజాం రహజాకర్లకు వ్యతిరేకంగా సాగిన పోరులో కమ్యూనిస్టులు, రజాకారులను మట్టి కరిపించారు. ఆ పోరులో కొందరు అమరులయ్యారు ఆలేరు సాయుధ పోరాట కేంద్రంగా దుంపల. మల్లారెడ్డి ,నూతి. నరసింహులు, బొప్పిడి. శివారెడ్డి, రోడ్లపుల్లయ్య, పుసలోజు.వీరయ్య, ఎలగందుల. నరసింహులు, చిన్నం సాయిలు, బీర్లు. లక్ష్మీనారాయణ, చౌడాల. బిక్షపతి ,లగ్గాని. పాపయ్య, కొల.మల్లయ్య, కోటగిరి. మల్లయ్య , రాజాపేట , మండలం రగునాథపురం గ్రామం, మంగలి. రాములు, ఆలేరు. మండలంలోని పటేల్ గూడెంలో రజాకారులను తెలంగాణ సాయుధ పోరాట యోధులు గడగడలాడించారు. రెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల. కమలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఎసిరెడ్డి. నరసింహారెడ్డి, ఆరుట్ల. సుశీల దేవి, కృష్ణమూర్తి, బొమ్మగంటి లక్షనరసయ్య, కొండ నర్సిరెడ్డి, పిక్క.రామస్వామి, నిర్నాల, కృష్ణమూర్తి, బూడిద సత్తయ్య, వడ్ల. నరహరి,వెంకట నరసయ్య, లక్ష్మీనారాయణ, ఇంకా మరి కొందరు అమరులు , బైరాన్ పల్లి ఇస్నూరి రామచంద్రారెడ్డి కోటను బద్దలు కొట్టారు. ధాన్యాన్ని, భూములను, ప్రజలకు పంచారు.

, తెలంగాణ ప్రాంతంలో 20వ శతాబ్దం ప్రారంభం నుండే గొప్ప ఉద్యమాలు సాగినవి. 1948 సెప్టెంబరు 17న యూనియన్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించే నాటికే నిజాం తన శక్తిని ప్రజల పోరాటాల మూలంగా కోల్పోయాడు. కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాన రజాకార్లని మట్టి కరిపించారు. నిజాం అనుకూల అన్ని మతాలలోని ముఖ్యంగా హిందు మతానికి చెందిన జమిందారులైన విస్నూరు రామచంద్రరెడ్డి , ఎర్రబాడు ప్రతాపరెడ్డిల మొదలగు దొరల ఆక్రమణకు చెందిన సుమారు 10 లక్షల ఎకరాలను భూమిని ప్రజలు పంచుకొన్నారు. నిజాం ఆకృత్యాలకు, హత్యాకాండకు ముస్లిం మతంలోని ప్రజలతో సహా అన్ని మతాల ప్రజలు ధన,మాన, ప్రాణాలను కోల్పోయారు. షోయబుల్లా ఖాన్, షేక్ బంధగి, దొడ్డి కొమరయ్య మొదలగు 4వేలకు పైగా ప్రజల ప్రాణాలను జాగిర్దారులు, జమీందారులు, దేషముఖ్‌ల బలిగొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమాన్ని నిలువరించాలని, విధ్వంసం చేయాలని యూనియన్ సైన్యాలను హైదరాబాద్ రాష్ట్రంలోకి నెహ్రూ,పటేల్ ప్రభుత్వం దింపింది. దీన్ని సూటిగా చెప్పే ధైర్యం లేక ప్రజల్లో బదనాం అయిన నిజాం వ్యతిరేక పేరిట సంస్థాన ప్రజలపై ఉక్కుపాదం మోపింది. తెలంగాణపై యూనియన్ సైన్యం నిజాంని మించిన బీభత్సాన్ని ఎందుకు సృష్టించింది. ప్రజలు స్వాధీనంలో ఉన్న భూములను,భూస్వాములకు తిరిగి ఒప్ప చెప్పింది. నిజాం 2వేల మంది ప్రజలను, పోరాటయోధులను పొట్టన పెట్టుకుంటే, 3 వేల మంది పైగా యూనియన్ సైన్యం ఊచకోత కోసింది. 5 వేల మంది స్త్రీలను చెరిచింది. వేల మందిని చిత్రవధ చేసింది. వీరిలో 3 వేల మంది దెబ్బలకు నవిసి చనిపోయారు. నిజాంకి రాజభరణాల పేరిట సంవత్సరానికి ఒకటిన్నర కోట్ల పరిహారం అప్పగించింది. రాజ్ ప్రముఖ్ బిరుదు ఇచ్చింది. కరుడు ఖాశిం రజ్వీని పాకిస్తాన్ పోవడానికి హిందు పటేల్ దోహదపడినాడు. మరట్వాడ ప్రాంతంలో లక్ష మందికి పైగా సాధారణ ముస్లిం ప్రజలను ఉచకోత కోసింది.1948 సెప్టెంబరు 17 హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు ఆర్థిక, రాజకీయ, సామాజిక దాడులకు గురైన రోజు.



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. విమోచన పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, యోధులు మరణించిన ప్రదేశాలను స్మృతి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సికింద్రాబాద్ క్లాక్ టవర్ నుంచి, బైరాన్పల్లి, ఖిలాషాపూర్, పరకాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం భువనగిరిలో నిర్వహించిన బైకు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో స్థానిక డాల్ఫిన్ హోటల్ వద్ద కిషన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు చందా ఈశ్వర్, గుప్తా దంపతులను శాలువాతో సత్కరించారు. జిల్లా బీజేపీ శ్రేణులు రాయగిరి కమాన్ వరకు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్, చందా మహేందర్ , మాయ దశరథ, పడమటి జగన్మోహన్ రెడ్డి, నర్ల నర్సింగ్ రావ రత్నపురం బలరాం పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు మృతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఈ నెల 14న గడ్డిమందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలోని వీరవెల్లి గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరవెల్లి గ్రామానికి చెందిన కంచి నరేశ్(24) ల్యాబ్ టెక్ని షియన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 14వ తేదీన ఉదయం 1 గంటలకు గడ్డిమందు తాగగా కుటుంబసభ్యులు అతనిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తదుపరి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రి, యశోద ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంలో శుక్రవారం మృతిచెందాడు. మరణంకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడి అన్న కంచి మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు.

'పేదోళ్ల పొట్టి కొట్టి పెద్దోళ్లకు పెట్టొద్దు'

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పేదల పో ట్ట కొట్టి

పేదోళ్లకు పెడుతున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఏర్పట్టణంలో కొలనుపాక రోడ్డు ఒకటో వార్డులో వీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేంద్ర పంపిణీ నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, దీవించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ముందు , ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది టేషన్ సిబ్బంది చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. మరి వేతనాలు చెల్లించాలని కోరుతూ కాంట్రాక్టర్ కిషోర్ ను,సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి తో కలిసి నిలదీశారు. మద్దతు తెలిపిన వారిలో పిఏసిఎస్ డైరెక్టర్ కే. సాగర్ రెడ్డి, టంగుటూరు గ్రామ సర్పంచ్ , సమరసింహారెడ్డి, నరేష్, పద్మ. సుదర్శన్ ఉన్నారు.

ఏఐసీసీ సమావేశానికి హాజరైన ఉపేందర్ రెడ్డి

నవ తెలంగాణ- ఆలేరు టౌన్



హైదరాబాద్ గోల్కొండ హోటల్లో భువనగిరి పార్లమెంటు కోఆర్డినేటర్ ఏఐసిసి సంబంధించి శ్రీనివాసన్ మానేన్ ఆధ్వర్యంలో జరిగిన సెప్టెంబర్ 17 విజయభేరి సభకి సంబంధించి సమన్వయ మీటింగ్ కు ఆలేరు నియోజకవర్గం నుండి శుక్రవారం టిపిసిసి కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కోఆర్డినేటర్. ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి తదితరులు హాజరయ్యారు.విజయ బెరి సభను విజయవంతం చేయవలసిందిగా అందుకు పూర్తి సమన్వయంతో పని చేయాలని శ్రీనివాస్ మానేన్ సూచించారు.

జిట్టాకు లైన్ క్లియర్

నవతెలంగాణ - భువనగిరి

కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతాడా చేర్చుకుంటారా అనే మీమాంసకు శుక్రవారం తెరబడింది. శుక్రవారం జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ. సంజీవరెడ్డి తో కలిసి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిశారు. భువనగిరి పార్లమెంట్ స్థాయిలో రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. తను కాంగ్రెస్లో చేరడానికి కారణాలు వివరించినట్లు తెలిసింది. డిసిసి అధ్యక్షులుగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి అకస్మాత్తుగా టిఆర్ఎస్ పార్టీలో చేరిన రోజే తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఒక్కసారిగా బిజెపి ప్రస్తుత అధ్యక్షులు కిషన్ రెడ్డి పై జాతీయ నాయకుల పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ అనుకూలంగా మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను నమ్మించి వదిలిపెట్టడం కుంభంకు సబబు కాదని హితవు పలికారు. కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదని స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుకూలంగా మాట్లాడారు. ఆరోపణలు చేసిన వెంటనే బీజేపీ జిట్టా బాలకృష్ణారెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అప్పటినుండి బీజేపీఆరోపణలు చేస్తూ తీవ్ర విమర్శనాలు చేశారు. ఆ పార్టీని తికమక పెట్టారు. పది ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రకటించకపోయిన అటువైపు ప్రయాణించారు. పూర్తి స్థాయిలో అతనికి అనుమతి రాలేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇతర ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులతో చర్చించారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గం పై కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదిపత్యం ఉండడంతో అతని అనుమతి పూర్తిస్థాయిలో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి రావడం కష్టతరమైంది. ఎట్టికేలకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుమతి ఇవ్వడంతో శనివారం నాడు హైదరాబాదులో కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు అదే సమయంలో టిఆర్ఎస్ లో ఉన్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ అనుకూలంగా మాట్లాడి ఆ పార్టీలో చేరడానికి ఢిల్లీ, రాష్ట్ర స్థాయిలో నాయకులను కలిశారు. చింతల కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు చేరుతాడు అని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు చింతల వస్తాడని తెలిసినప్పటినుండి కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీ వీడకుండా వేచి చూస్తున్నారు.

కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా పద్మ

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు అన్నెపు పద్మ కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన మహిళా జిల్లా కాంగ్రెస్ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకం కోసం కృషి చేసిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా అధ్యక్షురాలుపద్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల కమిషన్ నిబంధన పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఎన్నికల కమిషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులకు నిబద్ధతతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సెక్టోరల్ అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికలకు ముందు, పోలింగ్ సందర్భంగా, పోలింగ్ అనంతరం వివిధ స్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించవలసి ఉంటుందని, ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల పర్యవేక్షణకు 62 రూట్లలో 73 మంది సెక్టార్ అధికారులుగా, 62 మంది పోలీసు సెక్టార్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులలో నియమింపబడిన సెక్టార్ అధికారులు పోల్ డే వారం రోజుల ముందు నుండి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గా వ్యవహరింపబడతారని తెలిపారు. ఒక సెక్టార్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లు ఉంటాయని, పోలింగ్ ముందు పోలింగ్ లొకేషన్లు, ఓటర్లు, వల్నరబిలిటి మ్యాపింగ్, పోలింగ్ తర్వాత బాధ్యతలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధి లోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్, ర్యాంప్, త్రాగు నీరు, లైటింగ్, విద్యుత్, హెల్ప్ డెస్క్, టాయిలెట్స్ వసతులు ఉండేలా పరిశీలించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, ఇఆర్‌ఓలు (తహసిల్దార్లు), ఎంపిడిఓలు, సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కక్షపూరితంగా జైలుకు పంపారు

టిడిపీ పోలీసు బ్యూరో సభ్యులు లక్కీన నరసింహ

నవతెలంగాణ - భువనగిరి.

టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని కక్ష సాధింపుతో అక్రమ అరెస్టులు చేశారని ఆ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు లక్కిని నరసింహ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి షేక్ ఆరిఫ్ లు విమర్శించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కుందార కృష్ణ చారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు అవినీతితో ఎలాంటి సంబంధం లేకుండా చంద్రబాబుని అరెస్టులు చేశారన్నారు ప్రజాస్వామ్యం దేశంలో ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి చింతకింది చక్రపాణి ఆకారపు రమేష్, మన్నే సంజీవరావు, రేగు బాల నరసింహ, రాబోలు నరసింహ, పాండు, సైదులు, చంద్రశేఖర్, ధనుంజయ గౌడ్, రాము పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజక వర్గంలో సాగు, తాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం గొట్టిముక్కల రిజర్వాలను సందర్శించి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో లక్ష 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించేదుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గొట్టిముక్కుల రిజర్వాయర్ పనులు 95శాతం పూర్తి అయ్యాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీవీఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కడారి అయ్యన్న, ఎంపీటీసీ నుతనగంటి సైదమ్మ రఘు, బద్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, ఎరుకలి యాదయ్య, గంగలి పర్వతాలు, లింగం, శ్రీను, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నాంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, ముప్పై నాలుగు రోజుల సమ్మె సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నాంపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో అందుబాటులో ఉన్న జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే మరోసారి సమ్మె నోటీసు 21వ తారీకు ఇచ్చి గాంధీ జయంతి సందర్భంగా రెండవ తారీఖున సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తి లింగం, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, గాదెపాక మరియమ్మ, గణేష్, యాదగిరి, అరుణ, ఉషయ్య, వెంకటయ్య, నాగరాజు, పార్వతమ్మ సులోచన, నాగమణి, లక్ష్మయ్య, శంకర్, రాములమ్మ వెంకటేష్, రవితేజ, జయమ్మ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం రెండో రోజు కొనసాగింది. రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు సంఘీభావం తెలుపుతూ రిలే దీక్షల్లో పాల్గొన్నారు. మహజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మారుపాక గోపాల్ అధ్యక్షతన నిర్వహించగా, గుద్దేటి సైదులు, శ్రీరామదాసు వెంకటాచారి, మహజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్చార్జి ఆడెపు నాగార్జున మాదగ, స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ నాయకులు అంకురి నాగరాజు మాదిగ, ఎరుకల రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటిని తొలగించాలి


నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ముకుందాపురం గ్రామంలో వీధులన్నీ వర్షపు నీటితో మురికి కూపాలుగా తయారయ్యాయని సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి మలికంటి చంద్రశేఖర్ ఆరోపించారు. శుక్రవారం మురుగునీటి ఆయన పరిశీలించి మాట్లాడారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి వీధులన్నీ బుర దమయం అయ్యాయని, ప్రజలందరూ ఆ మురికినీటికుండానే వెళ్లాల్సి వస్తుందన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజల అనారోగ్యం బారిన పడకుండా కాపాడాలని కోరారు. ఆయన వెంట గోలి మోహన్, రొయ్య శ్రీను బొజ్జ మధు, సలికంటి విజయ్, ఆవుల కృష్ణ, నవీన్ తదితులున్నారు.

నర్సిరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా

మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు నర్సిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, తక్షణ సాయం కింద రూ.50 వేలను అందజేసి వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టిన ఐసీడీఎస్ అధికారులు

- డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీటీచర్లు
- ఆయాలను బెదిరింపులకు గురిచేస్తున్న సూపర్ వైజర్లు

నవతెలంగాణ-పెద్దవూర



తమ డిమాండ్ల సాధన కోసం ఓవైపున అంగన్‌వాడీలు శాంతియుతంగా సమ్మెలో పాల్గొంటుంటే మరో వైపున ఐసీడీఎస్ అధికారులు దౌర్జన్యంగా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి ఓపెన్ చేసిన సంఘటన పెద్దవూర మండలంలోని చలకుర్తి సెక్టర్ పరిధిలోని నాయినవాని కుంటలో చోటుచేసుకుంది. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు గౌసియా బేగం, నాగమణి ఆధ్వర్యంలో మండల ఎంపీడీఓ రమేష్ దీన దయాళ్, ఏపీఎం విజయకుమార్ సమక్షంలో శుక్రవారం నాయినవానికుంట సెంటర్ తాళాలు పగుల గొట్టి అందులో వున్న పౌష్టికాహారాన్ని స్వాదినం చేసుకొని కొత్త తాళం వేశారు. మధ్యాహ్నాం 2 గంటలకు నాయినివాని కుంట తండాలో సూపర్ వైజర్ గౌసియా బేగం రాయితో తాళం పగుల కొడుతుంటే తాళం రాకపోవడంతో గ్రామస్తులను పగుల గొట్టాలని కోరడంతో ఎవరు ముందుకు రాలేదు. దాంతో వెలుగు కార్యాలయం సిబ్బందిని పగులకొట్టండి నేను ఉన్నాను. మీకేమీ కాదని చేప్పారు. ఇక్కడ మా ఎంపీడీఓ లేరు, మేము పగుల గొట్టమని తేల్చి చెప్పారు. దాంతో చేసేది లేక సూపర్ వైజర్ వెనుతిరిగి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్లు మాట్లాడుతూ తాము ఈ సెంటర్‌ను ఆశావర్కర్లు ఇచ్చామని టీచర్‌గాని, ఆయాగాని తాళం తీసేందుకు ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇది జిల్లా కలెక్టర్ కర్ణన్, జిల్లా ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి ఆదేశాను సారం తాళాలు పగుల గొట్టామని ఇందులో ఎవరి ప్రమేయం లేదని పేర్కొన్నారు.

ఈ విధానాన్ని అంగన్‌వాడీ యూనియన్లు సెంటర్ల పై ఐసీడీఎస్ అధికారుల దౌర్జన్యాన్ని అంగన్‌వాడీ టీచర్లు తీవ్రంగా ఖండించారు. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం పెంచాలని, అలాగే దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11నుంచి అంగన్‌వాడీ టీచర్లు సెంటర్లకు తాళాలు వేసి సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు అంతా హాలియా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీ సెంటర్లో టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాల్సిన దిశగా ఆలోచించాల్సిన ప్రభుత్వం ఐసీడీఎస్ అధికారులను ఉసిగొలిపి సెంటర్ల తాళాలు పగుల గొట్టి నిబంధనలకు విరుద్ధంగా నడిపించాలని చూడటం దుర్మార్గమైన చర్య అని అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టుఅధికారులుపెద్దవూర మండలంలోకొన్ని చోట్ల తాళాలు పగలగొట్టుటకు ప్రయత్నాలు జరిగాయి. అంతే కాక సమ్మెలో ఉంటే కార్గో బస్సులో పిండి, నూనె, పప్పు పంపుతున్నారు. ఇది ఎంత దుర్మార్గమైన చర్య అని అంగన్‌వాడీలు వాపోతున్నారు. ఒకవైపు సమ్మె చేస్తుంటే మరోవైపు స్థానిక మహిళ వీవోఏ లు, కార్యదర్శులు, ద్వారా అంగన్వాడీ సెంటర్లను నడిపించే ప్రయత్నం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా అంగన్వాడీలు తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం పెంచాలని, గ్రాట్యూటీ అమలు, రిటైర్మెంట్, బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యల పరిష్కరించాలని సమ్మెలోకి దిగారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించక ముందే ఐసీడీఎస్ అధికారుల దౌర్జన్యపూరిత చర్యలను పలువురు ఖండిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం అధికారులు పాల్పడుతున్న చర్యల పట్ల అంగన్వాడీలు దుమ్మెత్తి పోస్తుండగా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

రెవిన్యూ డివిజన్ చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాలు, అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం మూడవరోజు కొనసాగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుషిపాక నరసింహ, బీజేవైఎం కోశాధికారి పానుగంటి మహేష్, సిపిఐ మండల నాయకులు కానుగుల మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, యూత్ అధ్యక్షులు పోలగోని శ్రీకాంత్, బీజేవైఎం ఉపాధ్యక్షులు మారేపాక శివకుమార్,బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగిళ్ల రామదాసు, మాచర్ల సైదులు కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబాలకు రూ. 15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మాచర్ల ఎల్లమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన యలమకంటి రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు. ముసుకు సాయి స్వరూపరెడ్డికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరించాలని నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు శుక్రవారం కొనసాగాయి. తొలుత నల్లగొండ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎంజీయూ ప్రాంగణంలో మానవహారం, ర్యాలీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సమ్మెకు ఎంజీయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడారు. కాంట్రాక్ట్ విధానం ద్వారా అనేక ఇబ్బందులు గురవుతున్న దృష్ట్యా ప్రభుత్వం గమనించి అందరినీ క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల ప్రతినిధి రవీందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రుడు, శివశంకర్, డాక్టర్ పండరయ్య, డాక్టర్ బిక్షమయ్య, డాక్టర్ ఆంజనేయులు, మౌనిక, రాజేశ్వరి, అఫ్రీన్, జ్యోతి, రామకృష్ణ షరీఫ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామీణకి చెందిన ఉడుతల జంగమ్మకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే బీజేపీ జాతీయ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరు అయిన 14,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం తిరుగండ్లపల్లి గ్రామంలో జంగమ్మ కుమారుడు ఉడుతల లవకుమార్‌కు బీజేపీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, యాస అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బాయికడి కొండల్‌గౌడ్, తిరుగండ్లపల్లి సర్పంచ్ ఐతపాక జంగయ్య, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మామిడి పారశురాంగౌడ్, తస్సీరు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముసలయ్యను పరామర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించి, వస్తూ మార్గ మధ్యంలో పెద్దగూడెం గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మర్రి ముసలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జానారెడ్డి శుక్రవారం ఆయన ఇంటికి వెళ్ళి ఆరోగ్యం పరిస్థితులు, బాగోగులను అడిగి తెలుసుకుని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. వీరితో పాటు రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలీయ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రమావత్ శంకర్ నాయక్ ఉన్నారు.

పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన విధానం అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బైస్కిల్ రైడ్, స్వచ్ఛత క్యాంపెయినింగ్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 17న నకిరేకల్ పట్టణంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్న బైస్కిల్ రైడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు, నకిరేకల్ పురపాలిక బ్రాండ్ అంబాసిడర్ విద్యాసాగర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలితీయడానికే క్రీడా పోటీలు

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భవాని పవన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, టీవీఎన్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్‌రావు, స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హాలియా

సాగర్ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీన హాలియా పట్టణ కేంద్రంలో బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆదిమల్ల వెంకటేష్ అన్నారు. శుక్రవారం సైకిల్ యాత్ర హాలియాకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, సాగర్ నియోజకవర్గం మహిళ కన్వీనర్ బైరాగి విజయ, బీఎస్పీ అనుమల మండల అధ్యక్షుడు జిల్లా మధు, పెద్దవూర మండల అధ్యక్షుడు కుక్కముడి ముత్యాలు, గుర్రంపోడు మండల అధ్యక్షుడు కొమ్ము రమేష్ , పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

'భూనిర్వాసితులకు అండగా ఉంటాం'

నవతెలంగాణ-నాంపల్లి

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న కిష్టరాయన్‌పల్లి ప్రాజెక్టు ముంపు గ్రామమైన నాంపల్లి మండలం, స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన లక్ష్మణాపురం భూ నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించి ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హామీ ఇచ్చారని నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి తెలియజేశారు. ఆయన ప్రాజెక్టు భూనిర్వాసితులతో కలిసి శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రిని కలిసి బాధితుల సమస్యలను తెలియజేశామని తెలిపారు. ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్, మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో ఫోన్లో మాట్లాడి బాధితులకు వెంటనే పునరావాసం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. ప్రాజెక్ట్ ముంపునకు గురైన తమకు రంగారెడ్డి జిల్లా సమీపంలో నివాస స్థలాలు కేటాయిస్తే ఉపాధి అవకాశాలు ఉంటాయని నిర్వాసితులు మంత్రి జగదీశ్‌రెడ్డి కి విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించి సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించే విధంగా కృషి చేస్తానన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నిర్వాసితులతో పాటు బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రాజెక్టు భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా 34 రోజుల సమ్మె కాలంలో కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరువక్క లింగయ్య, పోలేపల్లి రాములునాయక్, ముత్తయ్య తదితరులు, పాల్గొన్నారు.

జాతీయ గిరిజన మహాసభల ప్రతినిధిగా పాపానాయక్

నవతెలంగాణ-దామరచర్ల

ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ అఖిల భారత గిరిజన నాలుగో మహాసభలు తమిళనాడు రాష్ట్రం నమ్మక్కల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 18 నుంచి 21 వరకు నిర్వహించనున్నారు. ఈ జాతీయ గిరిజన మహాసభలకు తెలంగాణ గిరిజన సంఘం నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.పాపా నాయక్ ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశ నలుమూలాల నుంచి గిరిజన ప్రముఖులు ఉద్యమకారులు తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించే మహాసభలలో చర్చించి భవిష్యత్ ఉద్యమాలు చేస్తామన్నారు. దేశంలో గిరిజన తెగల ఐక్యత కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షణకు భవిష్యత్తు పోరాటాలు ఈ మహాసభలు వేదిక కానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-దామరచర్ల

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఇంజనీర్స్ డే సందర్భంగా దామరచర్లలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్నీ శుక్రవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జెడ్పీటీసీ అంగోతు లలిత హాతిరాం, నందిని రవితేజ, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటిరెడ్డి, పంచాయత్ రాజ్ డీఈ వెంకటేశ్వర్ రావు, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'కల్లుగీత కార్మికులకు మోటార్ బైకులివ్వాలి'

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు అలాగే తాటి ఈత వనాలకు పోవడానికి మోటారు బైకులు ఇస్తామని ఆశ చూపిస్తున్నారు తప్ప ఆచరణలో ఇవ్వడం లేదని తక్షణమే కల్లుగీత సొసైటీలలో టీఎఫ్‌టీలలో సభ్యత్వం ఉన్న వాళ్ళందరికీ మోటారు బైకులు సేఫ్టీమోకులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ఈ నెల 22న హైదరాబాదులో జరిగే మహా ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పల గోపాల్, కర్నాటి దశరథ, భిక్షం, యాదగిరి, అంజయ్య, లక్ష్మీపతి, లింగయ్య, శీను, అంజయ్య, సాయిలు, లక్ష్మమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన "టెట్" పరీక్ష

పేపర్-1 పరీక్షకు 1200, పేపర్-2 పరీక్షకు 571 మంది అభ్యర్థులు గైర్హాజరు

పరీక్షలను పరిశీలించిన డీఈవో భిక్షపతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయ అర్హత పరీక్ష పక్కాడ్బందీ ఏర్పాట్ల నడుమ శుక్రవారం నిర్వహించిన "టెట్" పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో పేపర్ -1, పరీక్షకు 26 కేంద్రాలు, పేపర్-2 పరీక్షకు 23 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పేపర్-1 పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. 6183 అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 4,983 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పేపర్ -1 పరీక్షకు 1200 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పేపర్ -2 పరీక్ష మధ్యాహ్నం 2: 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. పేపర్ 2 పరీక్షకు 5159 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4,588 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 571 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలోని అన్ని పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతితో పాటు తహసిల్దార్ హరిబాబు మండల విద్యాధికారి బాలాజీ నాయక్, కోటయ్య యాదవ్ తోపాటు రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, తనిఖీలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించారు. 26 పరీక్ష కేంద్రాలను ఐదు రూట్లుగా విభజించి, ప్రతిరూటుకు ఒక రూట్ ఆఫీసర్, రెవెన్యూ, పోలీస్ అధికార సిబ్బంది నిరంతరం ఆయా పరీక్ష కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించారు. మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పటల్ వద్ద గల శ్రేష్ఠ పరీక్ష కేంద్రం వద్ద దేవరకొండ ప్రాంతానికి చెందిన కవిత అనే అభ్యర్థిని రెండు నెలల పాపతో పరీక్షకు కేంద్రానికి తరలి వచ్చింది. కవిత తన రెండు నెలల పాపను తన తల్లి వద్ద ఉంచి పరీక్షకు హాజరైంది. ఇదిలా ఉండగా పరీక్ష హాజరైే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి 45 నిమిషాల ముందే హాజరు కావాలని అధికారులు పేర్కొనడంతో పాటు 1 నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి పంపడం జరగదని నిబంధనలు అమలు చేయడంతో నల్లగొండ, దేవరకొండ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలలో ఉదయం 8.30 గంటల వరకే తమ తమ పరీక్ష కేంద్రాల వద్ద చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గల టిఫిన్స్ సెంటర్లు, జనరల్ స్టోర్లు కిటకిటలాడాయి. పట్టణంలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాట్లీ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పనులు జరుగుతున్న గ్రామపంచాయతీ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఇంకా పనులు ప్రారంభించని గ్రామపంచాయతీ భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పనుల విషయంలో రికవరీ పెండింగ్ చాలా ఉన్నదని వెంటనే రికవరీ చేయాలని ఎంపీడీవోలు, ఏపీవోలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ ఆడిట్, పెండింగ్ పేరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అధికారులను సూచించారు. సమావేశంలో సంపదవనాలు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి చేయూత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శేఖర్ కుమార్తె రేణుక కాకతీయ యూనివర్సిటీలో ఎంబీబీస్ సెకండ్ ఇయర్ చదువు నిమిత్తం శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తక్షణమే ఎమ్మెల్యే రూ.50వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ బోయపల్లి వాణి శీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ రుద్రారపు భిక్షపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పెర్క సైదులు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిపై కేసు, రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-మర్రిగూడ

గత ఆదివారం మర్రిగూడ మండలం అజ్జిలాపురం గ్రామానికి చెందిన బాల సుస్మిత(18) అనే గర్భిణీ స్త్రీ అనుమానస్పదంగా మృతి చెందడం జరిగింది.సుస్మిత సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రంగారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కాగా కేసు దర్యాప్తుకు సంబంధించి శుక్రవారం పోస్టుమార్టం లో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా బాల సుస్మిత భర్త అయిన వడిత్య శ్రీకాంత్‌ను నిందితుడిగా గుర్తిస్తూ ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

టెట్ పరీక్షకు 4083 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు 4083 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పేపర్ 1 కు సంబంధించి 12,423 మంది అభ్యర్థులకు గాను 96 14 మంది మాత్రమే హాజరయ్యారు. 28 09 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పేపర్ 2 పరీక్షకు సంబంధించి 11399 మంది అభ్యర్థులకు గాను 10125 మంది అభ్యర్థులు మాత్రమే హాజరై 12 74 మంది గైర్హాజరయ్యారు. ఇరు పరీక్షలకు సంబంధించి మొత్తం 4083 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు...

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన టెట్ పరీక్ష కేంద్రాలను జిల్లా అధికారులు తనకి చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, చిట్యాల లోని 2 పరీక్ష కేంద్రాలను తనకి చేయగా జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి నల్లగొండ పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అదేవిధంగా సహాయ కమిషనర్ పరీక్షల విభాగం అధికారి 2 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

మిర్యాలగూడలో మాల్ ప్రాక్టీస్...

ఉదయం నిర్వహించిన పేపర్ 1 కి సంబంధించి మిర్యాలగూడ లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన అభ్యర్థిని బుక్ చేసిన అధికారులు సంబంధిత ఇన్విజిలేటర్ ను సస్పెండ్ చేశారు. ఈ ఘటన మినహా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నకిరేకల్



సహకార సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తాటికల్ సహకార సంఘం కార్యాలయంలో ప్రాథమిక సహకార పరపతి సంఘం జనరల్ బాడీ సమావేశం పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఆత్మహత్యలు తగ్గాయని, రైతులకు రుణాలు ఇవ్వడంలో సహకార సంఘాలు బలోపేతమయ్యాయన్నారు. రైతులకు రుణాలు ఇచ్చి మాఫీ చేసే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. పీఏసీఎస్ చైర్మెన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తమ సహకార సంఘం కింద 472 మందికి 3 కోట్ల 50 లక్షల రుణాలు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 272 మందికి 2 కోట్ల 80 లక్షల రుణమాఫీ అయిందని, మిగతా రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అవుతుందన్నారు. రైతులు తమ పిల్లలను విదేశాలకు పంపించేందుకు సహకార సంఘం నుండి సహకారం అందిస్తున్నట్టు చెప్పారు.అనంతరం 20 మంది రైతులకు రుణమాఫీ పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో కోపరేటివ్ బ్రాంచ్ మేనేజర్ యాదగిరి, సీఈవో జగన్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్లు జాజుల సతీష్, సామ సత్తిరెడ్డి, కొల్లు నాగిరెడ్డి, గుడ్డేటి సైదులు, మేడ లింగయ్య, నూకల యశోద, భుజంగరావు పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఐదు నుంచి తొమ్మిదవ తరగతి సీట్లను భర్తీ చేయడానికి ఈనెల 23న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఓ అరుణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యార్థులు తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఖాళీ సీట్లన్నీ ఎస్సీ విద్యార్థులతోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత విద్యార్థులు సూచించిన తేదీన సూర్యాపేటలోని కొత్త ఫైర్ స్టేషన్ పక్కన గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు హాజరు కావాలని పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం సరంపేట గ్రామానికి చెందిన దామెర అభిలాష్ (35) ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ప్రాథమిక చికిత్స అనంతరం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రంగారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విజయభేరీ సభకు తరలిరండి

కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించే సోనియా గాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులంతా తరలిరావాలన్నారు. రాజీవ్ గాంధీ ప్రాంగణంలో విజయభేరీ సభలో సోనియాగాంధీ 5 గ్యారంటీ హామీలను విడుదల చేస్తారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, హామీలన్నీ అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.